వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 07, మే 2025
16 పేజీలు




## ప్రజా భవన్ ముట్టడికి రైతన్నలు సిద్ధం..

ఆదివాసీ నవనిర్మాణ సేన అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి



# ప్రజా భవన్ ముట్టడికి రైతన్నలు సిద్ధం..

- ఆదివాసీ నవనిర్మాణ సేన అధ్యక్షులుకొర్స నర్సింహమూర్తి
- ఆర్గనైజర్ల బహుళ మోసం పై రైతన్నల ఆగ్రహం
- పూసురు బ్రిడ్జి పై 1000 మంది రైతులతో బైఠాయింపు
- జిల్లా మేజిస్ట్రేట్ కళ్ళు కప్పుతున్న కేటుగాళ్ళు..?
- అప్పుల రూపంలో రైతన్నల కు కుచ్చు టోపీ
- తప్పుల తడకగా అప్పుల పత్రాలు సృష్టి
- కలెక్టర్ ముందు దొరికి పోయిన ఆర్గనైజర్లు
- నష్ట పరిహారం కాజేసేందుకు కపట నాటకాలు
- కలెక్టర్ ను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ రైతుల ఆందోళన
- మండుటెండలో సుమారు 2 గంటలపాటు రైతన్నల నిరసన
- ప్రభుత్వానికి సవాలుగా మారుతున్నా విదేశీ కంపెనీల తీరు
- పరిహారం అందక పోతే రైతుల పోరు బాటే
- ప్రధాన పార్టీలను అడ్డుపెట్టుకొని రైతులను మోసం చేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం
- అధికార, ప్రతిపక్ష పార్టీల నుండీ ఆర్గనైజర్లను బహిస్కరించాలని రైతులు పెద్ద ఎత్తున డిమాండ్
- చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్ గ్రేసీయా చెల్లించచాలి
- జి ఎస్పీ గిరిజన సంఘం మద్దతు



ప్రభాతవార్త, వాజేడు

బహుళజాతి మొక్కజొన్న కంపెనీలు చేసిన మోసానికి కుదేలైన రైతులు నష్టపరిహారం కోసం డెబ్బై రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పూసూరు బ్రిడ్జి వద్ద 700 మంది మొక్కజొన్న రైతులు జాతీయ రహదారి పైన సుమారు రెండు గంటల పాటు భైఠయించారు. నష్టపోయిన రైతులకు ఇస్తాన్నన్న నష్టపరిహారం ఇవ్వకుండా ఆర్గనైజర్లు, కంపెనీ ఉద్యోగులు అడ్డుపడుతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. డెబ్బై రోజుల నుండీ ఏజెన్సీ రైతులు ఆందోళన చేస్తూ ఉంటే నష్టపరిహారం ఇస్తామని కాలయపన చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కొందండ రెడ్డి ముందు హైటెక్, సింజెంట, మొన్సెంట, బెయర్ కంపెనీల ఆర్గనైజర్లు, కంపెనీల ఉద్యోగులు రైతులకు అణా పైసా కూడా పెట్టుబడి ఇవ్వలేదని చెప్పినరని అన్నారు. కలెక్టర్ దివాకరా టి ఎస్ ఆర్గనైజర్లకు మనీ ల్యాండరింగ్ నోటీసులు ఇస్తే ఏ ఒక్క రైతుకు అప్పులు ఇవ్వలేదని వివరణ ఇచ్చారని అన్నారు. నష్టపరిహారం చెల్లిస్తానని ఆర్గనైజర్లు, కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్లు ఒప్పుకుని కలెక్టర్ ముందు సంతకాలు పెట్టినరాని తెలిపారు. సుమారు పదిహేను కోట్ల రూపాయలు చెల్లించనున్నట్లు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఎకరం సాగు చేసిన రైతు పైన డెబ్బై వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్టు హైటెక్ కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ ఒక తప్పుడు నివేదిక కలెక్టర్ కు సమర్పించినట్టు వివరించారు. కానీ వాస్తవానికి బ్యాంక్ ఖాతా నుండీ ఒక్కో ఎకరానికి రైతుకు ఆర్గనైజర్ చెల్లించింది ఇరవై నుండీ ముప్పై వేల రూపాయలని రైతుల బ్యాంక్ ఖాతాలను పరిశీలించడం ద్వారా కలెక్టర్ గుర్తించరాని ఆయన పేర్కొన్నారు. ఆర్గనైజర్లు జిల్లా కలెక్టర్ ని, వ్యవసాయ అధికారులను రాజకీయ ఒత్తిడులకు గురి చేసి వాళ్ళపని వారు చేసుకోకుండా అడ్డు పడుతున్నారని అన్నారు. ఏ బి సి గ్రేడ్లు రద్దు చేసి అందరికి ఒకే గ్రేడ్ ఇచ్చి ఎకరానికి ఎనభై ఐదు వేల రూపాయలు కంపెనీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆర్గనైజర్ల పైన బలమైన కేసులు పెట్టక పోవడం కారణంగానే బయట ఉండి అధికారులను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి పైన రైతులు నమ్మకం పెట్టుకొని ఉన్నారని అన్నారు. కంపెనీ ఆర్గనైజర్ల దుశ్చర్యలతో రైతుల ఆశలు ఆడియాశలు అయ్యాయాని రైతులు వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ అధికారిని చిత్ర మిశ్రా రావాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండు గంటలైనా అధికారులు ఎవరు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని లేవాలని పోలీస్ అధికారులు సిఐ బండారి కుమార్, వాజేడు, వెంకటాపురం ఎస్సై లు కొప్పుల తిరుపతిరావు రైతులను బలవంతంగా లేపే ప్రయత్నం చేశారు. రైతులు ఎమ్మెల్యే వచ్చేదాకా లేసేది లేదన్నారు. చివరికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చరవాణి ద్వారా రైతులతో మాట్లాడినారు. వారం రోజుల్లో రైతులకు నష్టపరిహారం చెల్లించక పోతే త్వరలోనే ప్రగతి భవన్ ని ముట్టడి చేస్తాని హెచ్చరించారు. రేపు వెంకటాపురం వస్తానని వచ్చిన తర్వాత రైతులతో అన్ని విషయాలు మాట్లాడి నష్టపరిహారం అందేలాగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. జిఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, గిరిజన సంఘం నాయకులు జెజ్జరీ దామోదర్ మద్దతు ప్రకటించారు. ఆర్థికంగా నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ఏ ఎన్ ఎస్ నాయకులు మోడెం నాగరాజు, కుంజ మహేష్, రైతు నాయకులు పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, చేలే రాజేష్, జాడి ఈశ్వర్, సాంబ మూర్తి, రైతులు పాల్గొన్నారు.

# యూడిఐడి నెంబర్‌పై ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి**

**ఎం.కాళిందిని**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
యూడిఐడి నెంబర్‌పై ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్‌లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ, అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికేట్లకు యూడిఐడి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూడిఐడి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూడిఐడి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూడిఐడి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యుడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టు వ్యాధిగ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.

యుడిఐడి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి ప్రాంతంలో అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారికి బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత నెలలో కాశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని సూచించిందని, ఈ నిర్ణయం ఏప్రిల్ 27,2025 నుండి అమలులోకి వచ్చిందని, పర్యాటక వీసా, వ్యాపార వీసా, ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, తెలిపారు. ఈ వీసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని సూచించిందని, పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని గుర్తిం చేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించి, గుర్తించి బడ్డ వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, శంకర్, వొల్లే తిరుపతి, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి కుమార్, గాండ్ల రాజేశం, వేణు, అంజి, శివ, సాయి, తిరుపతి నాయకులున్నారు.

# కాటారంలో మహిళపై దారుణ హత్య యత్నం..!

-గొడ్డలితో దాడి చేసిన నిందితుడు అంజి
-మర్డర్ కేసులో బాధిత మహిళ నిందితురాలు!
-నిందితున్ని పట్టుకున్న పోలీసులు..
-చికిత్స పొందుతున్న బాధిత మహిళ



కాటారం, మే 6, (ప్రభాతవార్త)

కాటారం మండలకేంద్రంలో మహిళపై హత్యయత్నం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. తండ్రి మృతికి కారణమైన వ్యక్తులను ఎలాగైన చంపాలనే పథకంతో ఉన్న వ్యక్తిని మంగళవారం కాటారం మండలకేంద్రంలో గొడ్డలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు ఓ యువకుడు. తన తండ్రిని భూతగదాల కారణంతోనే పక్కా ప్లాన్ వేసి చంపారనే ఉద్దేశ్యంతో సదరు నిందితుడు నిందితురాలు జైలు నుండి విడుదల అయ్యిందనే సమాచారాన్ని తెలుసుకొని పక్కా రెక్కి నిర్వహించి నడిరోడ్డుపై మాటు వేసి అంతమొందించాలని అనుకున్న అంతా చూస్తున్నట్లుగానే నడిరోడ్డుపై గొడ్డలితో దాడిచేయగా చుట్టూ ఉన్నవారు అడ్డుకోవడంతో ప్రాణాలతో బయటపడి చికిత్స పొందుతుంది. పూర్తి వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి(శంకరాంపల్లి) గ్రామానికి చెందిన మారపాక లక్ష్మీ(42) కొన్ని నెలల క్రితం జరిగిన మారపాక సారయ్య హత్య కేసులో నిందితురాలుగా ఉందని, ఈక్రమంలో అరెస్ట్ అయి కండీషన్ బెయిల్‌పై ఇటీవలె విడుదలయ్యినట్లు తెలిసింది. దీంతో నిబంధనల మేరకు ప్రతీ మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హాజరవ్వాల్సిన క్రమంలో అక్కడే మాటు వేసి ఉన్న మారపాక సారయ్య కుమారుడు అంజి మారపాక లక్ష్మీపై హఠత్తుగా వచ్చి గొడ్డలితో వేటువేయగా కింతమంది అడ్డుకొని గొడ్డలి తీసుకోవడంతో తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్న లక్ష్మీని వంద పడకల ఆసుపత్రికి తరలించగా ప్రాణాపయ స్థితిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

-ప్రోహిబిషనరీ ఎస్సై గీత వివరాల ప్రకారం..:



మహిళపై హత్యయత్నం చేసిన నిందితుడిని పట్టుకొని వివరాలు సేకరించినట్లు పి.ఎస్సై గీత తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు దేవరాంపల్లి గ్రామానికి చెందిన బాధితురాలైన మారుపాక లక్ష్మీ, మారుపాక సారయ్య కుటుంబానికి భూతగదాల విషయంలో గత సంవత్సరం మారుపాక సారయ్యని లక్ష్మీ, మరికొందరు కుటుంబ సభ్యులతో కలిసి మారుపాక లక్ష్మీ హత్య చేసి జైలుకు వెళ్లి బెయిల్ మీద బయటకి వచ్చిందన్నారు. తన తండ్రి హత్యకి ప్రతీకారన తీర్చుకోవాలని అప్పటి నుండి చూస్తున్న మారుపాక సారయ్య కొడుకు అయినా మారుపాక అంజి మంగళవారం కాటారంలో ఒంటరిగా కనిపించిన మారుపాక లక్ష్మీని ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో మారుపాక లక్ష్మీ తలపై గొడ్డలితో దాడి చేయగా ఆమె గాయంతో కిందపడి పోవడంతో అక్కడే ఉన్న కొంతమంది వ్యక్తులు అంజిని అడ్డుకోగా నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించడంతో సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే నిందితుడు అంజిని పట్టుకొని కస్టడిలోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.




## పాతముగ్దుంపురంలో శతాదిక వృద్ధురాలు మృతి

చెన్నారావుపేట, మే 6, (ప్రభాతవార్త)



మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో శతాదిక వృద్ధురాలు మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన జున్ను యాకమ్మ(102) అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిందన్నారు. కాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ మేకల సదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ బషీర్, సుంకరి సాంబయ్య, సుంకరి రాజు, నాంపెల్లి రాములు, మాదాసి చేరాలు, మంద సదయ్య, సుంకరి శ్రీధర్ ఉన్నారు.

## తాడిచెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-కామగాని దిలీప్‌గౌడ్

నల్లబెల్లి, మే 6, (ప్రభాతవార్త)



మండలంలోని ముగ్ధంపురం గ్రామ శివారు జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో సుమారు 150 తాటిచెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యువజన గోపా నల్లబెల్లి మండల అధ్యక్షులు కామగాని దిలీప్‌గౌడ్ అన్నారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా 150కి పైగా పెద్ద తాటి చెట్లు జెసిబిలు, కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలైన గౌడ కార్మికులు జీవనోపాధి కోల్పోవాల్సి న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచెట్లను అక్రమంగా ధ్వంసం చేసిన కళాశాల యాజమాన్యంపై చట్టరీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల స్పందించి తాగిచెట్ల దహనంపై విచారణ చేపట్టి బాధ్యుతులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ధరణి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని బాధిత రైతు ఆందోళన

పర్వతగిరి, మే 6, (ప్రభాతవార్త)



ధరణిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువు కొమ్ముతండ గ్రామపంచాయతీ ధరావత్ హేమ్లి, ధరావత్ చక్రిలకు వారసత్వంగా రావలసిన భూమిని గతంలో ధరణి ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన చట్టం ద్వారా పూర్తి విచారణ చేసి తమ భూమి తమకు అప్పగించాలని గతంలో దరణి ద్వారా అన్యాయంగా చేసుకున్న రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూభారతి చట్టం ద్వారా మా భూమి మాకు ఇప్పించాలని స్థానిక ఎంఆరోవన వెంకటస్వామికి ఫిర్యాదు చేశారు.

-భూములకు మ్యుటేషన్: ఎమ్మార్వో వెంకటస్వామి...

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే మా పరిధిలో విచారణ చేసి హక్కుల రికార్డులో మ్యుటేషన్‌ను పరిగణంలోకి తీసుకుంటామని మ్యుటేషన్ భూభారతి పోర్టల్‌లో నిర్దేశించిన నమూనాలో దరఖాస్తుతో పాటు వారసుల ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపి ఉండాలని, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ సెక్షన్ 7, రూల్ 7, షెడ్యూల్ బి ద్వారా నూతన భూభారతి చట్టం ద్వారా చేయవచ్చునని, అభ్యంతరాలు ఉంటే రెవిన్యూ డివిజనల్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చన్నారు.

## పంచాయితీ ట్రాక్టర్ కిందపడి బాలుడి మృతి..!

మహాదేవపూర్(కాటారం), మే 6, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల చెత్తసేకరణ చేస్తున్న సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపి ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుని పైకి ట్రాక్టర్‌ను ఎక్కించగా తలకు తీవ్రమైన రక్త గాయం కావడం జరిగింది. గమనించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు మహాదేవపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా వైద్యులు అప్పటికే మరణించి నట్లు ధృవీకరించినట్లు మహాదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. బాలుని తండ్రి జనగామ శ్రావణ్ తన కుమారుడి మృతికి కారణమైన గ్రామ పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ డ్రైవర్ కురుసం రామకృష్ణపై మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ తెలిపారు.

## శనిగకుంట గ్రామస్తుల తీరిన తాగునీటి కష్టాలు

మంగపేట మే6, (ప్రభాతవార్త)

గతంలో మంగపేట మండలంలోని శనిగకుంట ప్రజల తాగునీటి కష్టాలను చూసిన మంత్రి సీతక్క శనిగకుంట గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించారు. గ్రామంలో ఎలాంటి పరిస్థితిలో నైనా తాగునీటి సమస్యను తీర్చాలని జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకరను ఆదేశించడంతో పలు మార్లు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి నీటి వనరులను వెతికే ప్రయత్నం చేయగా గ్రామ చివరలో ప్రభుత్వం స్థలంలో గతంలో ఐటీడీఏ నుండి తవ్విన ఓ బావిని గుర్తించి బావి పూడిక తీసి నీటి ఊటల లభ్యతను బట్టి బావి నుండి నీటిని మిషన్ భగీరథ పైపుల ద్వారా గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకుకు ఎక్కించే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు. కలెక్టర్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుండి రూపాయలు 4.75 లక్షలు కేటాయింపు. ఇందు కోసం అత్యవసరంగా జిల్లా కలెక్టర్ దివాకర డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుండి 4.75 లక్షలను కేటాయించి యుద్ధ ప్రాతిపదికన 600 మీటర్ల పైపులైను వేసే కార్యక్రమాన్ని ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ యాకయ్యకు అప్పగించడంతో ఆయన ఇంచార్జ్ ఎంపీవో కిషోర్ తో కలిసి పనులను పూర్తి చేసి మంగళవారం నుండి గ్రామంలోని మిషన్ భగీరథ పైపుల ద్వారా నీటిని ఓవర్ హెడ్ ట్యాంకుకు ఎక్కించడం ప్రారంభించారు. ఏళ్ల తరబడి తాగునీటికి నోచుకోని శనిగకుంట గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు మంత్రి సీతక్కకు, జిల్లా కలెక్టర్ దివాకర, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ యాకయ్య, ఎంపీవో కిషోర్, పంచాయతీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సు డిపో పనుల పై కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ

నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలి

బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు

ములుగు, మే 6, (ప్రభాతవార్త) :

మంగళవారం రోజున బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా. జాడి రామరాజు నేత సమక్షం లో ఏటూరునాగారం కన్నాయిగూడెం తడ్వాయి మండలంలని బీజేపీ ముఖ్యనాయకులు కలిసి ఏటూరునాగారం బస్సు డిపో ప్రారంభించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి కలిసి వినతి పత్రం అందచేయ్యడం జరిగింది అదేవిదంగా బీజేపీ నాయకులు డా.జాడి రామరాజు నేత మాట్లాడుతూ బస్సు డిపో ప్రారంభించి 6నెలలో పూర్తి చేస్తామని డీసెంబర్ 2024లో పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి పూర్తి చేస్తా అని చెప్పి 6నెలలు పూర్తి అయ్యింది. కాబట్టి ఈ రోజు ఎటూరు నాగారం బస్సు డిపో గురించి అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు దుర్గం సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు, జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్, తడ్వాయి కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి హన్మాంతరెడ్డి , కుమ్మరి సత్యం, జనగాం ఆనంద్, కర్నె సంపత్, వాజ్ పేయి, ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడొద్దు

**-జిల్లా సహకార అధికారి వాల్య నాయక్**

**-కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సహకార అధికారి**

*కాటారం, మే 6, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే నడుచుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారి వాల్య నాయక్ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని గారెపల్లి, ధన్వాడ, శంకరాంపల్లి, రేగులగూడెం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తగు సూచనలు చేశారు. వారితో పాటు మానిటరింగ్ అధికారి రిలీఫ్ రెడ్డి, పిఏసిఎస్ పిఈఓ ఎడ్ల సతీష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..!

*కాటారం, మే 6, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం-భూపాలపల్లి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. కారు-లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందినట్లు సమాచారం. కాళేశ్వరాలయం దర్శనం అనంతరం భూపాలపల్లి వైపు వెళ్తున్న కారు, భూపాలపల్లి నుండి కాటారం వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన ఆటో కార్మికుడు

*రఘునాథపల్లి, మే 6 ప్రభాతవార్త :*

రెక్కాడితేనే డొక్కాడని కార్మికుడు... నిత్యం వందలాది వాహనాలతో రాకపోకలు సాగిస్తున్న మండలంలోని మండలగూడెం బిటి రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో గ్రామ నివాసి అయిన ఆటో డ్రైవర్ ఆది లక్ష్మీనారాయణ మండలగూడెం నుండి రఘునాథపల్లికి నిత్యం ప్రయాణికులను తన ఆటోలో వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తాడు. ఇదే క్రమంలో మండలగూడెం గ్రామం నుండి కస్తూర్బాగాంధీ పాఠశాల వరకు పలుగుపారా తీసుకొని ఒక్కడే మండుటెండలో మట్టితో గుంతలు పూడ్చి గ్రామ ప్రజల మన్ననలను పొందారు. ఈసంఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు లక్ష్మీనారాయణను అభినందించారు.



# తాడిచర్ల భూపాలపల్లి రహదారికి మోక్షం ఎప్పుడు

**మంత్రిగా ఉండి ఫారెస్ట్ క్లియరెన్స్‌కు రెండు నెలలు పడుతుందా**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*మల్హర్ రావు,మే6, ప్రభాతవార్త*



అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఆలస్యం చేస్తున్నందుకే మంత్రి పాలాబిషేకాలు చేయించుకుంటున్నాడా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మండలంలోని కిషన్‌రావుపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మల్హర్ మండల ప్రజల చిరకాల స్వప్నం ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేసి మండల ప్రజలకు దూరభారం తగ్గించేలా రహదారుల సౌకర్యాలు కల్పించామన్నారు. కోల్ కారిడార్‌గా పేరున్న భూపాలపల్లికి నిత్యం మంథని నుంచి రాకపోకలు సాగుతున్న క్రమంలో ఖమ్మపల్లి, తాడిచర్ల, కిషన్‌రావుపల్లి మీదుగా భూపాలపల్లికి చేరేలా నిధులు మంజూరీ చేసి రహదారి నిర్మించామని, అయితే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు మధ్యలో ఫారెస్ట్ క్లియరెన్స్ రాక పనులు ఆగిపోయాయని తెలిపారు. అటు తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయినా ఇప్పటి వరకు ఈ రహదారిని పూర్తి చేయలేదన్నారు. సాధారణ ఎమ్మెల్యేలా కాకుండా మంత్రిగా ఉండి రోడ్డును పూర్తి చేయడంలో 16నెలలు గడిచిపోయాయని ఆయన విమర్శించారు. రెండు మాసాల క్రితం ఒక జీవో తీసుకువచ్చి నాలుగు కోట్ల రూపాయలు మంజూరీ చేశారని, దీంతో ఆ పార్టీశ్రేణులు మంత్రికి పాలాభిషేకాలు చేయడంతో పాటు ప్రతిపక్షపార్టీకి చెంపపెట్టు అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రిగా ఫారెస్ట్ క్లియరెన్స్ కు రెండు నెలలు పట్టినందుకు సిగ్గుపడాలే కానీ ప్రతిపక్షపార్టీలను ఎగతాలి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఒక్క మాటతో ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి పనులు పూర్తి చేయాల్సి ఉండగా అలా చేయకుండా ఈ ప్రాంత ప్రజలను చులకనగా చూస్తున్నాడని ఆయన అన్నారు. కేవలం ఎన్నికలు వస్తే డబ్బు సంచులతోవచ్చి ఓట్లను, నాయకులను కొనుగోలు చేసి అధికారంలోకి రావచ్చునే అహం మంథని ఎమ్మెల్యేదని ఆయన అన్నారు. 16నెలలుగా కిషన్‌రావుపల్లి రోడ్డు పూర్తి చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నాగులమ్మ గుడి మీదుగా తిరిగి వెళ్లున్నారని, 22కిలోమీటర్ల దూర బారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 16నెలలో ఈ ప్రాంత ప్రజలపై ఎంత ఆర్థికబారం పడిందో ఆ మొత్తం మంత్రి చెల్లించాలని డిమాండ్ చేశారు. కిషన్‌రావుపల్లి రోడ్డు పూర్తి అయితే భూపాలపల్లికి అనుసంధానమై రాకపోకలు పెరిగి అభివృద్ధి చెందుతదనే ఆలోచన తాను ఆనాడే చేశానని, ఈ క్రమంలోనే తాను గ్రామాల అభివృద్ధి కోసం రోడ్లు వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణాలు చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికైనా కిషన్‌రావుపల్లిలాంటి గ్రామాల ప్రజలు ఆలోచన చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్, పార్టీ యూత్ అధ్యక్షుడు జాగిరి హరీష్, మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు తాజోద్దీన్ నాయకులు వాలా యాదగిరిరావు, నాగేశ్వరరావు, బండ రాజ్ కుమార్, నారా రమేష్, ఆయుబ్ ఖాన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు

**-మహాముత్తారం పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సందీప్ కుమార్**

*మహాముత్తారం, మే 6, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందించబడుతాయని మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సందీప్ కుమార్ మంగళవారం తెలిపారు. పాము, తేలు, కుక్క కాటులకు మందులు అందించబడుతాయన్నారు. అదేవిధంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ సందీప్ కుమార్ కోరారు.

# మంథని ప్రాంతానికి చుక్క నిరీవ్వని బిఆర్ఎస్

**కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు**

**మేనిపెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**బిఆర్ఎస్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని కండించిన కాంగ్రెస్ నాయకులు**

*కాళేశ్వరం, మే 6,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సోమవారం పుట్ట మధు ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరుపై మంగళవారం ప్రెస్ మీట్ లో మహాదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూ కాళేశ్వరం సోమవారం బిఆర్ఎస్ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మంథని ప్రాంత ప్రదాతపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడాన్ని రాజబాబు తీవ్రంగా ఖండించారు కాళేశ్వరం ప్రాజెక్టును టిఆర్ఎస్ పార్టీ ఏటీఎంలో వాడు కుందని అన్నారు మేడిగడ్డ కుంగిపోయిన మాట వాస్తవం కాదని వారు టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు కాళేశ్వరం లో బిఆర్ఎస్ నాయకులు నిర్వహించింది రౌండ్ టేబుల్ సమావేశం కాదని ఓడిపోయిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆత్మీయ సమ్మేళనం అని వారు ఎద్దేవా చేశారు కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరైనా అందించారని అన్నారు మంథని ప్రాంతాన్ని ఎడారి చేయడానికి పుట్ట మధు కంకణం కట్టుకున్నారని ఈ ప్రాంతానికి చెందిన నీళ్ల నిధులు సిద్దిపేట సిరిసిల్ల గద్వాల్ కు తరలించారని పుట్ట మధు ఎమ్మెల్యేగా కొనసాగినంత కాలం ఒకరోజైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మంథని ప్రాంత రైతుల గురించి అడిగావా 2018లో మంథని ప్రజలు మీ అసమర్ధ పాలన నచ్చక తిరస్కరించిన మాట వాస్తవం కాదా పదవి లేకుండా బ్రతకలేని మీరు పెద్దపల్లి జిల్లా చైర్మన్గా మీ సతీమణి శైలజకు మునిసిపల్ చైర్ పర్సన్ కావాలని కేసీఆర్ దగ్గర మోకరిల్లింది నిజం కాదని అన్నారు ఈ ప్రాంత ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కాళేశ్వరం ప్రాంతం ముంపుకు గురైన సమయంలో ప్రజలను ఓదార్చడానికి వస్తే బారికేడ్లు పెట్టి అడ్డుకున్నది మీరు కాదని ఫైర్ అయ్యారు ఆనాడు అడ్డుపడి నేడు మా నాయకుని పై విమర్శలు చేయడం బి ఆర్ ఎస్ నాయకులకె చెల్లుతుందని అన్నారు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా అమలు చేస్తామని ఊసరవెల్లిలా పుట్ట మధు రంగులు మార్చిన మంథని ప్రాంత ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ్ర రాజబాబు, యూత్ నాయకులు పానేం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు




# ఆర్టీసీ సమ్మె వాయిదా

*మే 6, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె వాయిదా పడింది. మంగళవారం ఆర్టిసి జాయింట్ టెక్షన్ కమిటీ నేతలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ నాయకులతో చర్చలు జరిపారు, ఆర్టీసీ ఉద్యోగ సంఘాల సమ్మెపై పునరాలోచించుకోవాలని ఆయన జాయింట్ యాక్షన్ కమిటీని కోరారు. ఉద్యోగ సంఘాలతో సమస్యల పరిష్కారం కోసం చర్చించేందుకు ముగ్గురు ఐఎఎస్ అధికారులతో త్రిసభ్య కమిషన్ వేస్తున్నట్టు పొన్నం ప్రభాకర్ ఉద్యోగ సంఘాల నాయకులకు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్రిసభ్య కమిషన్ వేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ త్రిసభ్య కమిషన్లో ఐఎస్ అధికారులైన నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్ లతో కూడిన త్రిసభ్య కమిటీని వేసి కార్మిక సంఘాలకు తెలియజేశారు. ప్రభుత్వం చెప్పిన మాటలకు నమ్మి ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ తెలియజేసింది. ఈ కమిటీ 15 రోజుల్లోపు నివేదిక అందించాలని ప్రభుత్వం కోరింది. 15 రోజుల్లోపు వచ్చే నివేదిక ఆధారంగా సమస్యలు పరిష్కరించకుంటే తిరిగి సమ్మెలోకి వెళ్తామని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. అంతకుముందు టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖను కూడా విడుదల చేసింది. సంస్థను కాపాడుకోవడానికి ఉద్యోగ సంఘాలు కార్మికులు సహకారం అందించాలని కోరింది. ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని పేర్కొంది. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ కార్పొరేషన్ ముందుకు సాగుతున్న తరుణంలో సమ్మె చేయడం సరికాదని పేర్కొంది. టీజీఎస్ఆర్టిసిని సంక్షోభంలోకి నెట్టివేసిన 2019 సమ్మెను కూడా ప్రస్తావించింది.

# ఆర్టీసీ కరీంనగర్ జోనల్ ఎస్సీ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*మే 6, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*
:మంగళవారం కరీంనగర్ పట్టణంలో టిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోనల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అధ్యక్షులు కే. కృష్ణ, జనరల్ సెక్రెటరీ గద్దం శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారు సుభాష్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సిద్దిపేట నుండి సత్యనారాయణ, మరియు వరంగల్ నుండి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం శేఖర్, రాష్ట్ర కమిటీ మహిళా నాయకురాలు చంద్రకళ నూతన కమిటీ ఎన్నిక పరిశీలకులుగా హాజరైనారు. కార్యక్రమానికి దొంత రాజయ్య, కరీంనగర్ రీజినల్ సెక్రెటరీ అధ్యక్షత వహించగా, జోనల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కరీంనగర్ జోనల్ అధ్యక్షులుగా భూపాల్ పల్లి డిపో కండక్టర్ యు. ఆర్. కృష్ణ, జోనల్ సెక్రటరీగా లచ్చిరాం నాయక్ డిప్యూటీ సూపరెంట్ కరీంనగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మధు నాయక్ నిజామాబాద్, వైస్ ప్రెసిడెంట్ గా వరంగల్ రీజన్ నుండి ఎం రమేష్ నాయక్, పబ్లిసిటీ సెక్రెటరీగా బుర్రు తిరుపతి ఎన్నికైనారు. అలాగే వర్కింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి



కరీంనగర్ జోన్ పరిధిలో గల ఐదు రీజియన్ నుండి అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు మరియు నాయకులు హాజరైనారు. హాజరైన వారిలో వరంగల్ రీజన్ నుండి అధ్యక్ష కార్యదర్శులు జి దేవేందర్, కె నాగయ్య, వరంగల్ కోశాధికారి దయానా గ్రేస్ వీర హాజరైనారు. ఈ కార్యక్రమం కు హాజరు అయినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరిచినారు.

# 20న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలి

*బీబీనగర్, మే 6 ప్రభాతవార్త:*
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింప హ్మ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ ు కార్మిక సంఘం ం బీబీనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో



తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికులు బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మందికి పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారి శ్రీరాములు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కమ్మరి సునిత , కార్మికులుకొలిచెలిమే గణేష్,ఉడుత నరసింహ ,పేరబోయినబాల మల్లేష్, కుశంగలరాములు, కుమ్మరి పరుశురాం, దేవరుప్పల జాంగిర్, వర్కాల కమలమ్మ, పొట్ట రేణుక, యాదమ్మ, పి. పద్మ, కే. భాలమని, రాపోల్ సక్కుబాయి, రాంపల్లి భాగ్య, గద్దం లళిత, బంగారి ఈదమ్మ, కుశంగల కళ, ఉడుత దుర్గ,కే. పద్మ పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షులు గా సదానందం గౌడ్ నియామకం

*బీబీనగర్, మే 6 ప్రభాతవార్త:*
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా కొండమడుగు గ్రామానికి చెందిన భువనగిరి సదానందం గౌడ్ నియామకం చేస్తూ బిజెపి రాష్ట్ర సంస్థ గత ఎన్నికల అధికారి యెండల లక్ష్మీ నారాయణ, సహా ఎన్నికల అధికారి గీతా మూర్తి, జిల్లా సంరచన అధికారి ఎం జయ శ్రీ లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బట్టుగూడెం గ్రామానికి చెందిన ఇంజమూరి ప్రభాకర్ లను నియామకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. తమ నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# నాగరాజు కుటుంబానికి స్నేహితులు ఏభరోసా.

*శాయంపేట, మే 6, (ప్రభాతవార్త)*



శాయంపేట మండల కేంద్రంలోని జీవన్ నగర్ కాలనీకి చెందిన మారపల్లి నాగరాజు ఇటీవల గోడ కూలి హఠాత్తుగా మృతి చెందారు. మృతుడు నాగరాజు పదవ తరగతి (20052006)బ్యాచ్ కి చెందిన చిన్ననాటి స్నేహితులు మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగరాజు కు ఇద్దరు కవల పిల్లలు ఉండగా మేమున్నామంటూ వారి పిల్లల పేరున పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ఫిక్స్ డిపాజిట్ గా 30 వేలు ఆర్థిక సాయాన్ని జమ చేశారు. అనంతరం మృతుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల నాని (విజయ్ కుమార్), బొడ్డు నాగరాజు, మిద్దెపాక మధుకర్, బోనగిరి సుమన్, రామంచె సుమన్, సందీప్ మారేపల్లి, దైనం పెళ్లి క్రాంతి, చంద్రశేఖర్, సూర్య ప్రకాష్, బాలకృష్ణ, మారేపల్లి విజయ్, నరేష్, నగేష్, బిక్షపతి, ప్రదీప్ ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

### .ఆదివాసీ ప్రాంతాల్లో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలి..

### కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చల జరపాలి..ఆదివాసీ హక్కుల పోరాట సమితి

*భువనగిరి రూరల్ మే 06 ప్రభాతవార్త:*
ఆదివాసిల ప్రాంతాల్లో మోహరించిన సైనిక బలగాలను వెనక్కు రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో బట్టు రామచంద్రయ్య అన్నారు. మంగళవారం ఆదివాసి హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో జరిగిన న పౌరసభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె ఉప్పలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతం దండకారణ్యంలో లక్షలాది మంది సైనిక బలగాలతో వైమానిక దాడులకు పాల్పడుతూ మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలైన ఆదివాసీ గిరిజనులను కాల్చి చంపుతూ నిత్యం రక్తపుటేరులు పారిస్తూ.. దేశ పౌరులపై యుద్ధాన్ని ప్రకటించి కగార్ పేరుతో హత్యాకాండ కొనసాగిస్తుందని, మరోవైపు ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ఆదివాసీ హక్కులకోసం ఖనిజ సంపదను కాపాడాలని కోరుతూ ప్రజాస్వామ్య బద్ధంగా సమాజంలోని ప్రజలు ప్రజాస్వామికవాదులు, రచయితలు, జర్నలిస్టులు, మేధావులనుండి వస్తున్న నిరసనను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అర్బన్ నక్సల్ అనే ముద్ర వేసి కేసులు పెట్టి జైల్లలో బంధించడం, ప్రజలపై రకరకాలుగా దాడులకు పాల్పడ్డుతూ తన దోపిడీ పాలనను మరింత తీవ్రతరం చేస్తూ రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సి న ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా చంపేస్తాం అంతం చేస్తామని మాట్లాడటం దుర్మార్గమైన చర్య అవుతుందని ఒక వైపు మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా ఇంకా దాడులకు పాల్పడి చంపడం చేయడం సిగ్గుచేటని ఈ విషయమై ప్రజలు ప్రజాస్వామికవాదులు రచయితలు మేధావులు వ్యతిరేకిస్తున్నారని గమనించి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా ఆలోచించి ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి దండకారణ్యంలో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ జాతీయ పార్టీ నాయకులతో మాట్లాడి తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాల్ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# రూ.40 లక్షలతో ములుగు జిల్లా గ్రంథాలయ అభివృద్ధి

**విద్యార్థులకు సకల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిన గ్రంథాలయ చైర్మన్**

**మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర్ల సహకారంతో జిల్లాలోని అన్ని మండలాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తా**

**ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్**

*ములుగు, మే 6, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని రూపాయలు 40 లక్షలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు సకల సౌకర్యాలు కల్పించేందుకుగాను ఆయన మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ల సహకారంతో నిధులు తీసుకువచ్చి గత మూడు నెలలుగా అభివృద్ధి పనులను చేపడుతున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రూ. 20 లక్షలు గ్రంథాలయ భవన నిర్మాణానికి మంజూరు కాగా పనులు జరగలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి సీతక్క బాధ్యతలు తీసుకున్నాక బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో గ్రంథాలయం భవన నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రధాన భవనానికి రూపాయలు 20 లక్షలు, షెడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 6 లక్షలు, ప్రహరీ గూడ నిర్మాణానికి రూ. 5 లక్షలు నిధులు మంజూరు చేయబడ్డాయి. ఇట్టి నిధులతో గత కొద్ది రోజులుగా పనులు ముమ్మరం చేశారు. వేగవంతంగా పూర్తి చేయడానికి గ్రంథాలయ కమిటీ చైర్మన్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. స్వంత ఖర్చులతో పాఠకులకు భోజనము , టి, స్నాక్స్ ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బానోత్ రవిచందర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రంథాలయానికి పోటీ పరీక్షల నిమిత్తం విచ్చేస్తున్న విద్యార్థుల కోసం ఆయన తన సొంత ఖర్చులతో భోజన సౌకర్యం కల్పించారు. గత



రెండు నెలల పాటు విద్యార్థులకు మధ్యాహ్నం పూట భోజనం అందించడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇంటికి వెళ్లే అవసరం లేకుండా సమయం ఆదా జరిగేది. ప్రస్తుతం గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు తన సొంత ఖర్చులతో ప్రతిరోజు టి, స్నాక్స్ అందజేసి తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. గ్రంథాలయాల అభివృద్ధి నా లక్ష ్యం గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ ములుగు జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి నా లక్ష ్యమని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. ములుగులో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని మంత్రి సీతక్క సహకారంతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంచలంచెలుగా గ్రామాలలో సైతం గ్రంథాలయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని రవిచందర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ములుగులో గుడుంబా నియంత్రణ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

**గత మూడేళ్లుగా వందల సంఖ్యలో కేసులు నమోదు**

**గుడుంబా తయారు చేసి విక్రయించినా కఠిన చర్యలు తప్పవు**

**ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్**

*ములుగు, మే 6, ప్రభాతవార్త :*

ములుగు ఎక్సైజ్ పోలీసులు గుడుంబా తయారీ నియంత్రణలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చును. ములుగు సీఐగా సుధీర్ జనవరి 2022వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధతో ములుగు ఏరియాలో గుడుంబా నియంత్రణకు తనదని శైలిలో కృషి చేస్తున్నారు. నిత్యం తన సిబ్బందితో కలిసి ఆయా గ్రామాలలో గుడుంబా తయారీదారుల ఇళ్లపై దాడులు చేస్తూ నాటు సారాను, బెల్లం పానకమును ధ్వంసం చేస్తూ వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. ఆయన వచ్చినప్పటినుండి ఆయా గ్రామాలలో పోలీసులతో కలిసి గుడుంబా తయారీ వినియోగం వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ సేవనం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజల్లో



అవగాహన కార్యక్రమాలు కల్పించారు. 2023 వ సంవత్సరంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడువాయి, ఘన్పూర్ మండలాలలో 550 ఆరు కేసులు నమోదు కాగా 551 మందిని అరెస్టు చేశారు 4,589 లీటర్ల గుడుంబాను స్వాధీనపరుచుకున్నారు 1,019,030 లీటర్ల బెల్లం పానకమును పారబోశారు. 4153 కిలోల బెల్లం 189 కిలో గ్రాముల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 85 వాహనాలను స్వాధీనం చేసుకొని బైండోవర్ కేసుల్లో తప్పిన వారి నుండి 2 లక్షల 75 వేల అపరాధ రుసుమును వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించారు. బెల్ట్ షాపులు నిర్వాహకులు పై 95 కేసులు నమోదు కాగా 90 మందిని అరెస్టు చేశారు 993 లీటర్ల ఐ ఎం ఎల్ స్వాదినపరుచుకున్నారు. 482 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించే వ్యక్తుల నుండి మూడు వాహనాలను సీజ్ చేశారు. 2024 వ సంవత్సరంలో 649 కేసులు నమోదు కాగా 487 మందిని అరెస్టు చేశారు. 443 లీటర్ల నాటు సారాను 1,28,770 లీటర్ల బెల్లం పానకమును ధ్వంసం చేశారు. 1735 కిలో గ్రాముల బెల్లం 245 కేజీల ఆలం పట్టికను 88 బండ్లు స్వాధీనం చేసుకొని రెండు లక్షల 45 వేల పెనాల్టీ కట్టించి, పెనాల్టీ కట్టని వారిని రిమాండ్కు సైతం పంపించినట్టు సిఐ తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై 64 కేసులు నమోదు చేసి 60 మందిని అరెస్టు చేసామని 142 లీటర్ల ఐఎంఎల్, 425 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నారు. 2025 వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 86 గుడుంబా కేసులు నమోదు కాగా 71 మందిని అరెస్టు చేశామని 20,240 లీటర్ల గుడుంబా 29,200 లీ. బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. 220 కేజీల బెల్లం 11 కేజీల పట్టికను 34 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని 55 వేల రూపాయలు పెనాల్టీ కట్టించినట్లు ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్ ప్రభాతవార్తకు వివరించారు.

# పాత్రికేయులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి

**లక్నవరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తిని వెంకట్ గౌడ్**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

మండల పరిధిలో ఏళ్ల తరబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందిస్తున్న పాత్రికేయులందరికీ ప్రభుత్వం ఇండ్లు ఇళ్లస్థలాలు కేటాయించాలని లక్నవరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బత్తిని వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో లక్నవరం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు, ఇండ్లు, ఇళ్ల స్థలాల కై స్థానిక తాహసిల్దార్ సృజన్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల పైబడి మండలంలో విలేకరులుగా కొనసాగుతూ అరె కొర పరిస్థితుల్లో జీవితాలను వెళ్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పాత్రికేయులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించినప్పటికిని, అది కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారంగా రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు హామీ ఇచ్చి అమలుపరచలేకపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాత్రికేయులకు ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తిస్థాయిలో అమలు పరచాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం తాహసిల్దార్ సృజన్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టుల వినతి పత్రం విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సామ బుచ్చిరెడ్డి, తుక్కాని ఎల్లారెడ్డి, బొల్లోజు యోగేంద్ర చారి, పడాల వాసు రెడ్డి, గుండెబోయిన అనిల్, కళ్లెం రవి, వేముల సతీష్, భానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## హామీలు ఇచ్చే ముందు రాష్ట్ర ఆదాయం తెలియదా..?

**మండల భారాస బిసి సెల్ ఉపాధ్యక్షులు బొడ్డుపెల్లి స్వామి**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలకి మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులకు నాడు తెలంగాణ రాష్ట్ర ఆదాయం తెలియదా.. అని మండల భారాస బిసి సెల్ ఉపాధ్యక్షులు బొడ్డు పెల్లి స్వామి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. ఇష్టానురీతిగా హామీలు ఇచ్చి, ఒక్క హామీని కూడా పూర్తిగా అమలుపర్చలేదని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన హామిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, నాటి తెలంగాణ ప్రభుత్వంలో ఇచ్చిన హామీల కన్న ఎక్కువ పథకాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందించారని గుర్తు చేసారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలను మోసం చేసిందని, పెన్షన్ లు అందివ్వడం లేదని, ఉద్యోగులకి ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇటీవల జరిగిన భారాస రజతోత్సవ సభకి ఊహించనంతగా ప్రజలు తరలివచ్చారని, ప్రజలకు గడిచిన సంవత్సర పాలనతో ప్రజలకి స్పష్టమైన అవగాహన వచ్చిందని, అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేదంటే భారాస ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## గుత్తి కోయ ప్రజలకు ట్రాక్టర్ సహాయంతో త్రాగునీరు సరఫరా

**మానవత్వం చాటుకున్న మండల ఎంపీ ఓ. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ.**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

మండలంలోని కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బూడిదగడ్డ ఎనిమిది కిలోమీటర్ల, అటవీ ప్రాంతంలో గుత్తి కోయా ఆవాసంలో నివసిస్తున్న ప్రజలకు మంగళవారం నాడు మండల ఎంపీ ఓ మమత, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రవీణ్, ఆధ్వర్యంలో కర్లపల్లి గ్రామపంచాయతీ నుండి ట్రాక్టర్ లో 60 బబుల్లను తీసుకెళ్లి త్రాగునీరు అక్కడ గిరిజన ప్రజలకు అందించారు. గొత్తి కోయలు నివసిస్తున్న ప్రదేశానికి, వాహన సదుపాయాలు లేక అక్కడ వారికి త్రాగునీరు ఎద్దడి తీర్చడానికి బోరింగ్ కూడా వేపించడానికి అవకాశం లేక అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎండాకాలంలో వారు ఉన్న ప్రాంతంలో చుట్టుపక్కల వాగులలో చేలిమలు తీసుకొని త్రాగునీరు వాడుకునేవారు. ఎండాకాలం ఎండలు ఎక్కువ కొట్టడంతో, భూగర్భ జలాలు వినికిపోవడంతో, నీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగు నీటి ఎద్దడి ఉన్న విషయం తెలుసుకొని, మండల ఎంపీ ఓ మమత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ త్రాగు నీరునీ బూడిది గడ్డలో నివసిస్తున్న ప్రజలకు సరఫరా టాక్టర్ సహాయంతో అందజేశామని తెలిపారు. అదేవిధంగా ట్రాక్టర్ సహాయంతో బూడిది గడ్డ గ్రామానికి త్రాగునీరును అందించిన అధికారులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్ల పెల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉస్మాన్, గొత్తి కోయ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## యదేచ్ఛగా ఎక్కువధరలకు మద్యం అమ్మకాలు,,!!

**పట్టించుకోని ఎక్సైజు అధికారులు,**

**నష్టపోతున్న మద్యం ప్రియులు**

**బిజెపి మండల**

**జనరల్ సెక్రెటరీ మేడిశెట్టి పురుషోత్తం**

*తాడ్వాయి(ప్రభాతవార్త) మే 06*



మండలంలోని కాటాపురం లో మద్యం అమ్మకాలు ఎక్కువధరలకు అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపనలు వస్తున్నాయి. బి జె పి మండల జనరల్ సెక్రెటరీ మేడిశెట్టిపురుషోత్తం సోమవారం విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని కాటాపురంలో ఉన్నటువంటి మద్యం షాపులో ఎం ఆర్పీ కి అమ్మవలసి ఉండగా అదిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈగ్రామంలో నడుస్తున్న బెల్టుషాపుల్లో కూడ పదిరూపాయలు ఎక్కువగా తీసుకుంటున్నట్లు తెలిపారు ఇదేమిటని మద్యంప్రియులు ఎవరైన మద్యంషాపు యజమానిని అడుగు దామంటె అందుబాటులో ఉండరు. కౌంటర్ లో ఉన్నటువంటి గుమస్తాలు మా యజమాని,చెప్పినట్లు మేము విక్రయిస్తున్నామని అంటున్నట్లు తెలిపారు. ఎక్సైజు అధికారులు కూడపట్టించుకోవడం లేదన్నారు సోమవారం పోన్ లో ఎక్సైజు సి ఐ తోమాట్లాడితె పరిశీలించి నిజమైతె చర్యలుతీసుకుంటామన్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం సాయంత్రం ఆరుగంటల దాక షాపుతెరవి అమ్మకాలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వనిబందనలను షాపుయజమాని, తుంగలో తొక్కిసాయంత్రం 5 గంటలకె షాపుమూసి పోతున్నట్లు ఆరోపించారు. పోలంవద్దకు వెల్లిన రైతులు, పనులకు వెల్లిన కూలీలు అలసట తీర్చుకునేందుకు మద్యంషాపుకు వెల్లితె మూసి ఉంటుంది, బెల్టుషాపుకు వెల్లితె ఎక్కువధరకు విక్రయిస్తున్నారు. ఎక్సైజు అదికారులు చొరవతీసుకోక పోతె కలెక్టర్ ను సంప్రదించి పిర్యాదు చేస్తామన్నారు.

## అక్రమ చొరబాటు దారులను గుర్తించి తరలించాలి



*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:*

దేశంలోకి చొరబడిన అక్రమ దారులని గుర్తించి తరలించాలని వెంకటాపురం(నూగూరు) బిజెపి మండల నాయకులు అన్నారు.స్థానిక తహసీల్దార్ లక్ష్మి రాజయ్య కు వినతి పత్రం అందచేశారు. రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపులో భాగంగా జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశం మేరకు ఈ కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. వెంకటాపురం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు,అక్రమ చొరబాటు దారులు ఉంటే పరిశీలించి వారిని తిప్పి పంపాలని అన్నారు. కేంద్రం ఆదేశించినందున అట్టి కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతూ స్థానిక తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్, ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, యువ మోర్చాఅధ్యక్షులు నోముల శ్రీ కిషన్, దళిత మోర్చా అధ్యక్షులు కోయిల శీను, కిసాన్ మోర్చ అధ్యక్షులు తోట సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన

*వరంగల్ కలెక్టరేట్ మే 6 (ప్రభాతవార్త) :*

ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణచంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ మనిషికి ఊపిరితిత్తుల ఆరోగ్యం ఎంతో కీలకం. ధూమపానం అలవాట్లను నివారించాలి. అలాగే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని అన్నారు. ఆస్తమా నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి శుభ్రమైన వాతావరణం, సరైన ఆహారం, వ్యాయామం అవసరం అని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచంద్ రెడ్డి, వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ్, సెంటర్ హెడ్ నమ్రత, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ హాస్పిటల్ సిబ్బంది మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జంగాలపల్లి కొనుగోలు కేంద్రంలో రైతుల అవస్థలు

**ధాన్యం నింపిన బస్తాలు తరలించడంలో లారీల కొరత**

**దాన్యం కాంటావేయడంలో నిర్వాహకుల జాప్యం**

**సమస్య పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దారును**

**వేడుకున్న రైతులు సమస్యను పరిశీలించి**

**ఉన్నతాధికారులకు సమాచారం**

**ఇచ్చిన డీటీ విజయ్ కుమార్**

**అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రభాతవార్త**

**సమస్య పరిష్కరిస్తానన్న అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి**

*ములుగు, మే 6, ప్రభాతవార్త :*



ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలోని క్రాస్ వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఒవైపు అకాల వర్షాలు రావడం దాన్యం తడుస్తుందన్న భయంతో ధాన్యమును తడవకుండా కాపాడు కునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం నుండి రాత్రిపూట కురుస్తున్న వర్షాల కారణంగా ధాన్యం తడుస్తుండడం ధాన్యంపై వేస్తున్న పర్దాలు గాలికి సైతం నిలువకుండా కొట్టుకుపోవడంతో దాన్యం వర్షపు నీటి బారిన పడుతుంది. ధాన్యం కాపాడుకోలేక నానా అవస్థలు పడుతున్న రైతులు ఉదయం దాన్యం ఆరబోసి సాయంత్రం రాశులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పిఎసిఎస్ ఇంచర్జ ఆధ్వర్యంలో జంగాలపల్లి క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. కాంటావేసిన సంచులు రెండు రోజులుగా ఉంటున్నాయని వాటి తరువాత కాంట వేసిన వాటిని పలుకుబడి ఉన్నవారికి లారీల్లో ఎత్తుతూ నిర్వాహకులు తమ ఇబ్బంది చేస్తున్నారని బాధిత రైతులు ఆరోపించారు. ఈ విషయాన్ని డిప్యూటీ తాసిల్దార్ ములుగు డిసిఓ సర్దార్ సింగ్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అలాగే సంఘటన స్థలానికి వెళ్లిన ప్రభాతవార్త విలేకరి అక్కడి రైతుల సమస్యను లారీల కొరతను ములుగు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) పై కమిషనర్ తో**

**కలిసి సమీక్ష సమావేశం...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) పై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్) సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక తయారీపై కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యూజీడీ రూపకల్పనపై జోన్ల వారిగా సమగ్ర అధ్యయనం జరిపి సాంకేతిక పరిశీలన ను దృష్టి లో ఉంచుకొని తయారు చేయాలన్నారు. ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈలు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

## ములుగు జడ్పీ కార్యాలయంలో అవినీతి తిమింగలాలు

**తోటి ఉద్యోగి వద్దనే రూ. 60 వేలు లంచం డిమాండ్**

**25 వేల లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన జెడ్పి**

**సూపరిండెంట్, జూనియర్ అసిస్టెంట్**

*ములుగు ,మే 6, ప్రభాతవార్త :*




ములుగు జడ్పీ కార్యాలయంలో విధులు నిర్వర్తించే సూపరిండెంట్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సౌమ్య తోటి ఉద్యోగి వద్దనే రూ. 25000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.., ములుగు జడ్పీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నల్లబెల్లి వెంకటేశ్వర్లు అనా రోగ్యంతో బాధపడుతుండగా సిక్ లీవ్ తీసుకున్నారు. తిరిగి విధుల్లో చేరిన తర్వాత మెడికల్ బిల్లుల సెటిల్ చేసి ఎస్ టి ఓ కు పంపించేందుకు సూపరిండెంట్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సౌమ్యలు రూపాయలు 60,000 డిమాండ్ చేశారు. మొదట రూ.25,000 ఇచ్చిబిల్లు క్లెయిమ్ అయిన తర్వాత రూ.35,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. వారికి లంచం ఇవ్వడం ఇష్టం లేని వెంకటేశ్వర్లు ఏసీబీ అధికారులను సంప్రదించారు. పథకం ప్రకారం జెడ్పి కార్యాలయం చేరుకున్న వెంకటేశ్వర్లు రూపాయలు 20,000 సూపరిండెంట్ కు రూపాయలు 5 వేలు జూనియర్ అసిస్టెంట్ సౌమ్యలకు ఇచ్చే క్రమంలో మొత్తం అమౌంట్ సుధాకర్ కి ఇవ్వాలని సౌమ్య సూచించారని తెలిపారు. ఈ క్రమంలో రూపాయలు 25,000 సూపరిండెంట్ సుధాకర్ కు ఇస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతికి పాల్పడ్డ ఇద్దరు అధికారులను అవినీతి నిరోధక శాఖ పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అధికారులు ఎవరైనా ప్రజలను లంచం కావాలని వేధిస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. తోటి ఉద్యోగి అని చూడకుండా మానవత్వం మరిచి, లంచం డిమాండ్ చేసిన ఇద్దరు అధికారులు తీరుపై ములుగు జిల్లాలో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నేడే మంత్రి పొంగులేటి ఏజెన్సీ మండలాల్లో పర్యటన

**పర్యటన ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

*ప్రభాత వార్త వాజేడు*



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని వాజేడు, వెంకటాపూరం మండలాల్లో బుధవారం పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.వాజేడు, వెంకటాపురం మండలాల్లో మంత్రి పర్యటన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం పరిశీలించారు. బుధవారం ఉదయం వాజేడు మండలం టేకులగూడెం, నాగారం, ఎజ్జర్లపల్లి, వెంకటాపురం మండలం వెంకటాపురం, పాత్రపురం గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో పంచాయితీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు

ఖానాపురం, మే 6, ప్రభాతవార్త



అకాల వర్షాలు వడగండ్లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య అన్నారు. వరి పంట నష్టపోయిన రైతులను స్థానిక ఎమ్మెల్యే ఏసీ కార్లతో తిరుగుతూ ఫంక్షలకు హాజరవుతున్నారని కానీ రైతుల పొలాలను పరిశీలించేందుకు సహాయం కేటాయించడం లేదన్నారు. స్థానిక నాయకత్వం కనీసం రైతులను పరామర్శించి రైతులను ఓదార్చే పరిస్థితి లేకుండా సొంత వ్యాపారాలని చూసుకుంటున్నారన్నారు. స్థానిక రైతు వేదికలో కలెక్టర్‌కి జరిగిన నష్టాన్ని నివేదిక ద్వారా ఇవ్వడానికి వెళ్తుంటే మా పార్టీ కార్యాలయంలో పోలీసు పహారాలో మమ్మల్ని బయటికి రాకుండా చేశారని ఇదే వేదికపై ఎమ్మెల్యే పంట నష్టం సర్వే చేయించి రైతులందరికి పంట నష్టపరిహారం ఇస్తానని చెప్పి రైతులచే చప్పట్లు కొట్టించుకున్నాని, నేటి వరకు ఒక్క ఎకరా కూడా సర్వే చేయకుండా తప్పించుకున్నాడు. పది రోజులలో రెండు పెద్ద వర్షాలు పడి రైతులు ఆగమాగం అవుతున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందన్నారు. కోత కొచ్చిన పొలాల్లో నీరు చేరి కోతకు వీలు గాని సందర్భంలో రైతులను ఓదార్చని స్థానిక కాంగ్రెస్ నాయకత్వం రైతులను నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అధిక వర్షాలు పడడం వల్ల పంట నష్టపోయిన రైతులను ఓదార్చి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రతి గ్రామాన్ని సందర్శించి 15 రకాల పంటలకు రూ.9కోట్ల రూపాయల పంట నష్టపరిహారం కింద రైతులకు చెక్కుల ద్వారా అందించడం జరిగిందన్నారు. వీరికి రైతులపై ప్రేమ ఉంటే పాకాల వాగుపై ఉన్నటువంటి బ్రిడ్జి నుండి మంగళవారిపేట బ్రిడ్జి వరకు పంటను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరా ఒక్కంటికి 25వేల రూపాయలు, రైతు ఖాతాలో వేయలని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు నష్టం పరిహారం అందిస్తారో బ్రోకర్ హామీలకు కేరాఫ్ అడ్రసుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పుకుంటారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. పంట నష్టపరిహారం ఇవ్వకుండా రైతుబంధు ఇవ్వకుండా సరైన దాన్యం పండక రైతులు అల్లాడుతుంటే వారిని కష్టగట్టి వేదించడం మా పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే మౌలానా, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్, భూసా అశోక్, సొసైటి డైరెక్టర్ ఆబోతు అశోక్, బోడ పూలు, బంధారపు శ్రీనివాస్, నాగరాజు, రామస్వామి, వల్లెపు రాములు, కోరే రాము, ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల డీఎఫ్‌వోని కలిసిన పెండెం రామానంద్

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు మత్యకారులతో కలిసి డీఎఫ్‌వో వరంగల్‌ని టిపిసిసి సభ్యులు పెండెం రామాంద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పెండెం రామానంద్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఖానాపురం మండలానికి చెందిన పాకాల సరస్సులో 12 గ్రామాలకు సంబంధించిన దాదాపు 200 కుటుంబాలు తమ కులవృత్తిగా చేపలను పట్టుకొని జీవన ఉపాధి పొందుతున్నారని, గత 10 రోజుల క్రితం పాకాల సరస్సులో చేపలను పడుతున్న మత్స్యకారుల వలలను స్థానిక డీఎఫ్‌వో వరంగల్ ఆదేశాల మేరకు వలలను ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం జరిగిందని, చేపటలను పట్టే వలలను పట్టుకోవడం వలన మత్స్యకారులు వారి ఉపాధిని కోల్పోవడం జరుగుతుందని డిఎఫ్‌వోకు విన్నవించారు. గతంలో మారిగానే వారికి కేటాయించిన హద్దుల ప్రకారం వలలు వేసి చేపలు పట్టుకొని అవకాశాన్ని కల్పించాలని కోవడం జరిగిందని సానుకూలంగా స్పందించి డీఎఫ్‌వో మత్స్యకారులకు గతంలో మాదిగానే చేపటలను పట్టుకొనే అవకాశాన్ని కల్పిస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఎస్ అల్లోరు, జీ.లక్ష్మినారాయణ, జీ.రమేషన, జీ.రాజేందర్, పీ.వెంకన్న, టి.రమేష్, ఎస్ రాజు, సీహెచ్ యాకన్న, సిహెచ్ రవి, ఎ.మల్సుర్, జీ.శ్యాంరాజ్, కే.శేఖర్, వి.వెంకటేష్, ఈ.జితేందర్‌ద, పి.వెంకనన, ఏ.రాజయ్య, డీ.కార్తిక్, పీ.బిక్షపతి, ఎం.సారంగం, డీసీ సారంగం, డీ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఉమెన్ రైట్స్ నర్సంపేట చైర్మన్‌గా మచ్చిక రాజుగౌడ్

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



నేషనల్ ఉమెన్ రైట్స్ నర్సంపేట నియోజకవర్గం చైర్మన్‌గా మచ్చిక రాజుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇట్టి నియామక పత్రాన్ని ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్ జిల్లా చైర్మన్‌గా గంగుల అశోక్, బీసి పవర్ రాష్ట్ర అధ్యక్షులగా ఆబోతు రాజుయాదవ్ చేతుల మీదుగా మచ్చిక రాజుగౌడ్ నియామక పత్రం అందుకోవడం జరిగిందన్నారు.

# నూతన ఆర్టీసి సిఐని సన్మానించిన ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



ఆర్టీసి నర్సంపేట డిపో నూతన సహాయ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్‌కుమార్‌ను ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణుద ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగులు మంగళవారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానం చేసి వివిధ రకాల పండ్లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్-1 డిపో నుండి సోమవారం రిలీవింగ్‌పై వచ్చి నర్సంపేట డిపో నూతన సహయ మేనేజర్‌గా సంతోష్‌కుమార్ చార్జ్ తీసుకున్నారు. ఇక్కడ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసిన భవాని వరంగల్- 1 డిపోకి ఇటీవల రిలీవింగ్‌పై వెళ్లారు. నూతన సిఐ సంతోష్‌కుమార్‌ను సన్మానించిన వారిలో ఏడీసీ మంచిగ మల్లికార్జున్, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నర్సంపేట డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిశెట్టి రంగయ్య, పబ్లిసిటీ ఇంచార్జి బూర ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని పట్టణంలోని సంజీవని ఆశ్రమంలో జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గత ఐదు రోజులు దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సంజీవని ఆశ్రమ నిర్వాహకులు డా.మోహన్‌రావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రతి యేడు ఏదో ఒక కొత్త తరహాలో పిల్లలకు శిక్షన ఇచ్చి మంచి నైపుణ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. వారు నేర్పించిన శిక్షణ వల్ల మా విద్యార్థులు అద్భుతమైనటువంటి ప్రతిభ పాటవాలను పెంపొందించుకోవడమే కాకుండా కార్యరూపం దాల్చడం చాలా అభినందనీయమని అన్నారు. జెవీవీ వారు చేసే సేవలు ఎంతగానో కొనియాడారు. జెవీవీ చేసే సేవలు జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ మేము పడ్డ శ్రమకు ఫలితం విద్యార్థుల్లో కనబుడుతుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి కార్యక్రమాన్ని అయినా చేయడానికి సిద్దంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ఎంఇవో కొర్ర సారయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సంస్కృతిక కన్వీనర్ సిహెచ్ యాకయ్య, సిఐ రఘుపతి, కమిషనర్ నాగరాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పరిశీలకులు శ్యామ్, శిక్షన తరగతుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి

చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త

వేసవికాలంలో జరిగే వడదెబ్బ ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని డిప్యూటి డెమో అనిల్‌కుమార్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దేను పురస్కరించుకొని వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డెమో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా ఉపాధిహామి పనులు జరుగుతున్న చోటికి వెళ్లి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందివ్వాలన్నారు. ఇవేకాకుండా వరికోతలు, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. వడదెబ్బ నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి వాటిపై వివరించాలన్నారు. ఇవేకాకుండా వైద్య సిబ్బంది ఇతర ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసి ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.సరోజ, సిహెచ్‌వో భద్రయ్య, హెల్త్ ఎడ్యూకేటర్ వసంత, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త, స్వప్న, కేర్‌వర్కర్ శోభారాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్

దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త



వడ్ల కొనుగోలు సెంటర్లో రైతులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు అమ్ముకోవడానికి కొనుగోలు సెంటర్‌కు తీసుకెళ్తే అధికారులు నిర్లక్ష్య వైఖరిపై మండిపడ్డారు. రైతుల యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బరపటి రవీందర్, దుగ్గొండి మండల అధ్యక్షులు లాడే మోహన్‌రావు, కమిటీ సభ్యులు రథసాల, భూజంగరావు, రైతులు, రాజేశ్వరరావు, డి.కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇదురు గాలులతో పట్టణం అతలాకుతలం

## -పనులను పునరుద్ధరించిన రామానంద్

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



సోమవారం అర్ధరాత్రి పట్టణంలో బీకరమైన ఈదురు గాలులతో చెట్లు, విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. పట్టణంలోని పలు వార్డులలో చెట్లు విరిగి రోడ్లపై అడ్డంగా పడగా అదేవిధంగా విద్యుత్ స్థంబాలు విరిగి పోయాయి. దీంతో పిసిసి సభ్యులు పెండెం రామానంద్ 19వ వార్డుతో పాటు ఇతర వార్డులలో మున్సిపల్ సిబ్బందితో కలిసి చెట్లను తొలగించి విద్యుత్ స్థంబాలను పునరుద్ధరించారు.

# ముందస్తు సానిటేషన్ చర్యలు చేపట్టండి

## వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

## రఘునాథ కాలనీ లో గాలి వాన బీభత్సానికి విరిగిన కరెంట్ పోల్స్ చెట్టు పరిశీలన

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు సానిటేషన్ చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లో మంగళ వారం మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సోమవారం కురిసిన అకాల వర్ష బీభత్సానికి రఘునాథ కాలనీ లో విరిగిన 3 కరెంట్ స్తంభాలను చెట్టును పరిశీలించి డి ఆర్ ఎఫ్ సిబ్బంది చే తొలగించబడుతున్న స్థంభాలు చెట్టును మేయర్ పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం డివిజన్ లో వెంకటేశ్వర స్వామి ఆలయ పక్క గల్లి పోతన



రోడ్డు బీట్ బజార్ నవీన్ టాకీస్ గల్లి ప్రాంతాల్లో శానిటేషన్ తీరును పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణం లో ముందస్తు శానిటేషన్ చర్యల్లో భాగం గా శానిటేషన్ ను పక్కా గా నిర్వహించాలని డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని వరద వంపుకు గురి కాకుండా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి నాలల డీసిల్టేషన్ ప్రారంభించుటకు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ టెండర్ పిలిచి వెంటనే పనులను ప్రారంభించాలని, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకునేలా చూస్తూ చెత్తను రోడ్ ల మీద డ్రైన్ లలో వేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజారోగ్య విభాగానికి సంబంధించి వార్డు లలో చేపట్టబోయే సానిటేషన్ ప్లాన్ ను ముందుగా తయారు చేసుకొని అమలు.చేయాలని 100!! గార్బేజ్ చెత్త సేకరణ జరగాలని పోతన రోడ్ లో స్క్రాప్ దుకాణ దారులకు అనుమతులు ఉన్నాయో లేవో పరిశీలించి లేని వారికి నోటీసులు ఇచ్చి పెనాల్టీ విధించాలని వెంకటేశ్వర స్వామి ఆలయ పక్క సందులో ప్రమాదకరంగా ఉన్న ఎలక్ట్రికల్ వైర్లను గమనించిన మేయర్ వెంటనే వాటిని సరి చేయాలని ఎన్ పి డి సి ఎల్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య సిబ్బందికి డివిజన్ లో అనువుగా ఉన్న ఏదైనా ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి అన్నపూర్ణ భోజనం ఏర్పాట్లు చేసి సమయపాలన పాటించేలా చూడాలని మేయర్ సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ఎన్ పి డి సి ఎల్ ఏఈ రవీందర్ లైన్ మెన్ సాంబయ్య వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.




# హోదాకు తగని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు

## కడారి భోగేశ్వర్ టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ఉద్యోగులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తన హోదాకు తగవని, అవగాహనా రాహిత్యంతో అర్థరహితంగా ఉన్నాయని టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. మంగళవారం వరంగల్లోని టి పి టి ఎఫ్ కార్యాలయంలో మాట్లాడారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించమని రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉండే ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని కోరడం సహజమని అయితే పరిష్కరించాలి లేదంటే సానుకూలంగా స్పందించి చర్చించాలని అంతే కాని అసహనంతో మాట్లాడడం సరికాదని అన్నారు. ఏ సంక్షేమ పథకాన్ని ఆపి మీకు ఇవ్వమంటారో చెప్పండని ఉద్యోగులను ప్రశ్నించడం ఆయన అవగాహన రాహిత్యాన్ని సూచిస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా మొదట ప్రజల్లో భాగమనే అవగాహన లేకుండా ఉద్యోగులను, ప్రజలను వేరు చేసి మాట్లాడారని, ఉద్యోగుల మీద ప్రజల్లో శత్రుపూరిత వైఖరిని ఏర్పాటు చేసేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయమని ఉద్యోగులు అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు, కొత్త డిమాండ్లు ఏం లేవని అన్నారు.ఇచ్చిన వాగ్దానాలు ఆరు నెలల్లో అమలు చేస్తామని హామీనిచ్చి సంవత్సరంన్నర గడిచినా ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా ప్రతిపక్షాల ఉచ్చులో ఉద్యోగులు పడొద్దని రాజకీయం చేయడం సమంజసం కాదని అన్నారు.ఉద్యోగుల పైకి ప్రజలను ఉసిగొల్పి తాత్కాలికంగా జాప్యం చేయవచ్చేమో కానీ ఐక్యతను దెబ్బతీయలేరని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

# మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

*వరంగల్ కలెక్టరేట్ మే 6 ప్రభాతవార్త :*

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రైసిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి ఇన్స్‌స్పెక్టర్లు రమేష్,రాఘవేందర్, మహేందర్తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.



# వర్ధన్నపేటలో డిఆర్డిఓ సుడిగాలి పర్యటన

## స్నేహ సంఘాలు, ఈజీఎస్ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

*వరంగల్ కలెక్టరేట్ మే 6 ప్రభాతవార్త:*



జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను, గ్రామీణ పేదరికనే నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆ ద్వ ర్యం లో నిర్వహిస్తున్న స్నేహ బాలిక సంఘాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లాలోని రాయపర్తి వర్ధన్నపేట మండలాల్లో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో పాటు నాన్ ఫామ్ డిపిఎం భవాని తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా రాయపర్తి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట మండలంలోని కట్రాల, కుమ్మరిగూడెం ఇల్లంద గ్రామాలను అకస్మికంగా తనిఖీ చేసి, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సంఘాలు సమావేశాల్లో పాల్గొని కిశోర బాలికలకు పలు సూచనలు చేశారు. స్నేహ సంఘాల బాలికలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ పథకం ద్వారా చేపట్టిన పౌల్ట్రీ ఫామ్స్ , కొబ్బరి తోటలు, కాంపౌండ్ వివిధ పనులను పరిశీలించి రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. స్నేహ సంఘాల సమావేశాలను నిర్దేశించిన షెడ్యూల్ సమ్మర్ క్యాలెండర్ ప్రకారం వారానికి రెండు రోజులు (మంగళ, శుక్రవారం) తప్పనిసరిగా సమావేశాలను ఏర్పాటు చేసి సెషన్ వారీగా నిర్ణయించిన అంశాలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత గ్రామైక్య సంఘాల వివో ఎల పై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన ఫలితాలు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా స్నేహ సంఘాల సమావేశాలకు తగిన షెడ్యూల్ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. స్నేహ సంఘాల నిర్వహణలో గ్రామైక్య సంఘాల వివోఏలు అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలు డిఆర్డిఓ కౌసల్య దేవి వెంట సెర్ప్ అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి, డిపిఎం భవాని, ఏపిఎం వేణు, ఏపీవో నాగేశ్వరరావు ఈసీ రాజు, ఎస్విఈపి ఏపిఎం అశోక్ సిఆర్పి మహబూబా, వివో ప్రతినిధులు మోడెం కవిత ఇల్లంద, కట్ర్యాల కుమ్మరిగూడెం కుమ్మరిగూడెం గ్రామాల వివోఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆకుల స్రవంతి రమ మంజుల స్వప్న రజిత స్నేహ సంఘాల బాలికలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

## బల్దియా ఇండోర్ స్టేడియంలో కొనసాగితున్న సమ్మర్ క్యాంప్ ను పరిశీలించిన మేయర్, కమిషనర్

## ఉచిత సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



క్రీడలకు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం బల్దియా ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడేలు పరిశీలించారు. వారు పిల్లలతో కాసేపు బ్యాడ్మింటన్ ఆడారు. పిల్లలకు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి చేశారు.ఈ సందర్భంగా క్రీడలు ఆడుతున్న పిల్లలకు అరటిపండు, ఉడికిన కోడిగ్రుడ్డు అందించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ నెల 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు జరిగే ఈ సమ్మర్ క్యాంపు చిన్నారులకు క్రీడలపై ఆసక్తి పెంచడానికి దోహదపడతాయని, ఈ క్యాంప్ ను వినియగించుకుని క్యారం,.షటిల్, చెస్, టేబుల్ టెన్నిస్, జోడో, యోగా క్రీడలను నేర్చుకోవాలని అన్నారు. కోచ్ లు ప్రతిరోజు పిల్లలకు బేసిక్ లు నేర్పాలని, రెగులర్ గా వారు నేర్చుకొనేలా ప్రోత్సహించాలని అన్నారు. పల్లలకు బ్యాచ్ల వారిగా ప్రతి రోజు ఉదయం , సాయంత్రం శిబిరం నిర్వహిస్తున్నట్టు, హాజరైన పిల్లలకు టిషట్లు, స్నాక్స్ అయిన బిస్కెట్స్, కోడిగ్రుడ్లు, అరటిపండు అందజేయడం తో పాటు శిక్షణ పూర్తయిన పిదప ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డి ఎఫ్ ఓ శంకర్ లింగం, కోచ్ లు, సిబ్బంది, బాల బాలికలు, వారి సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# రైతులు అధైర్యపడొద్దు

**- తడిసిన ప్రతీ ధాన్యంగింజను కొనుగోలు చేస్తాం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలుల కారణంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశానుసారం మంగళవారం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన తహసీల్దార్‌లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తానేదార్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, కేంద్రంలో అకాల వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా? లారీలు అందుబాటులో ఉన్నాయా? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోళ్లు పూర్తి



కాగానే కాంటావేసి మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా అన్నిమండలాల తహసీల్దార్‌లు ఆయా మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో పీఏసీఎస్, ఎంఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించారు. ఈ మేరకు దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, లింగాలఘనపురం మండలంలోని చీటూరు, పటేల్ గూడెం, కుందారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు సిద్ధం చేశామని పేర్కొన్నారు. తరిగొప్పుల మండలంలోని సోలీపురం, పోతారం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, జనగామ మండలంలోని వడ్లకొండ, అడవికేశ్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గలధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, అదే విధంగా జాఫర్గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించగా, ఇదేక్రమంలో పాలకుర్తి మండలంలోని విస్నూర్, చెన్నూర్, మంచుప్పుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, నర్మెట మండలంలోని కన్నెబోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, కేంద్రంలోని ధాన్యం బస్తాలను మిల్లుల తరలింపుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. రైతులందరికీ ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా ఏ రైతుకూ కూడా అకాల వర్షం, ఈదురు గాలుల కారణంగా ధాన్యం తడిసినచో అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఈ సందర్భంగా తెలిపారు. ఈకేంద్రాల పర్యవేక్షణలో ఆర్డీఓ వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆవాస వేసవి క్యాంప్ ప్రారంభించిన డీఈవో

*జనగామ రూరల్, మే 6 ప్రభాతవార్త :*



విద్యార్థులు సమ్మర్ క్యాంపులో ఇష్టమైన అంశంలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న ఆవాస వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిసిడిఓ గౌసియా సమ్మర్ క్యాంపులోని బాధ్యులైన స్టాఫ్ బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. ఇందులో భాగంగా విద్యార్థులకు 15రోజుల షెడ్యూల్‌ను క్యాంప్ అడిషనల్ కోఆర్డినేటర్ బి.రజిత వివరించారు. సమ్మర్ క్యాంపును ఉద్దేశించి డిఈఓ విద్యార్థులను క్యాంపులో నిర్వహించే కార్యక్రమాల్లో వారికి ఇష్టమైన అంశంలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు, భవిష్యత్తులో స్టూడెంట్స్ అందరూ ఉన్నత శిఖరాలను ఎదగాలని అన్ని రకాల కళలలో రాణించాలని మాట్లాడారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను వివరిస్తూ గవర్నమెంట్ స్కూల్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జీసీడీఓ గౌసియా మాట్లాడుతూ సాంస్కృతిక, విద్యాపరమైన అంశాల్లో ప్రతిభాపాటవాలు పెంపొందించుకుని క్యాంప్‌లో పొందిన శిక్షణకు ఫలితాన్ని చూపగలవారు బాలికలే అని అన్నారు.

## చౌకధరల దుకాణం ఆకస్మిక తనిఖీ

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*స్టేషన్‌ఘన్‌పూర్, మే 6 ప్రభాతవార్త :*



చౌకధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులను పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో చౌకధరల దుకాణాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పారదర్శకంగా రేషన్ అందుతుందా? పంపిణీపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? లేదా? అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిర్వహించే స్టాక్ నిల్వలను పరిశీలించి, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను, రిజిస్ట్రేషన్ ప్రకారం ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా? లేదా? అని ఆరాతీశారు. ఈరోజు ఎంత మంది లబ్ధిదారులు వచ్చారని, వివరాలను అక్కడి అధికారులను, డీలర్లను అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యతను పర్యవేక్షించి, రేషన్ అమలు తీరును పరిశీలించారు. లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, ఇతర సంబంధిత అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా బంగారు మహేష్

*బచ్చన్నపేట, మే 6 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా బంగారు మహేష్‌ను నియమించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బంగారు మహేష్ ఇంటర్ నుంచి చేర్యాలలో ఏబీవీపీ కార్యకర్తగా, కళాశాల ప్రెసిడెంట్‌గా ఏబీవీపీ బాగ్ ప్రముఖ చేర్యాల బాధ్యతలను చేపట్టారు. 2014 బిజెపి కార్యకర్తగా పనిచేస్తూ ప్రస్తుతం బీజేవైఎం మండల అధ్యక్షుడు బచ్చన్నపేట పనిచేస్తున్నారు. నాపై నమ్మకం నుంచి పార్టీ పెద్దలు బిజెపి మండల అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించారని, జిల్లా అధ్యక్షులతోపాటు మండల బిజెపి నాయకులందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్**

*రఘునాథపల్లి, మే 6 ప్రభాతవార్త :*



వర్ష సూచన కారణంగా రైతులకు మేం భరోసాగా ఉంటామని, మీకు మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటమాని రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్రనాయక్, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి రైతులకు సూచనలు ఇచ్చారు. మంగళవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఐకేపీ సెంటర్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎల్లవేళలా పంటలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఇన్చార్జిని అడిగి ఫైళ్లను పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కస్తూరి, ఇంచార్జి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ వలసదారులను తిరిగి పాకిస్తాన్‌కు పంపించాలి

*బచ్చన్నపేట, మే 6 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండలఎమ్మార్వోకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు చంద్రమోళి, బెజడి సిద్దులు, శీలం కోటి రాజు, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల గణేష్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు, నవీన్, భాస్కర్, రమేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు ఘనసత్కారం

*జనగామ, మే 6 ప్రభాతవార్త :*



జనగామలో ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌ను కాంగ్రెస్ వైస్ ఛైర్మెన్, టీపీసీసీ మైనారిటీ డిపార్ట్మెంట్ నాయకులు న్యాయవాది జమాల్ షరీఫ్ ఘనంగా సత్కరించారు. మంగళవారంఎమ్మెల్సీ, సియాసత్ ఉర్దు దినపత్రి ఎడిటర్ అమిర్ అలీ ఖాన్ వరంగల్ పర్యటనలొ భాగంగా హైదరాబాద్ తిరిగి వెళ్లే క్రమంలో టిపిసిసి మైనారిటీ విభాగం వైస్ చైర్మన్ జమాల్ షరీఫ్ జనగామలోని తన నివాసంలో ఎమ్మెల్సీ ఆయన బృందాన్ని ఘనంగా ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అమీర్ ఆలీఖాన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. జనగామ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగంకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, పెద్దలు, ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

## ఇసుక డంపు సీజ్ చేసిన పోలీసులు

*రఘునాథపల్లి, మే 6 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ శివారులో లింగాల సతీష్‌రెడ్డి భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు ఇసుకను డంపుచేశారు. సమాచారం అందుకున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ లు సుమారు 8టిప్పర్ల ఇసుక డంప్‌ను సీజ్ చేసి సీజ్ చేసిన ఇసుకను నేడు వేలం వేయడం జరుగుతుందని పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇసుక అవసరం ఉన్నవారు వేలంలో పాల్గొనాలి వారు వివరించారు.



# ఆదివాసి చట్టాలను హక్కులను పరిరక్షించుకోవాలి

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త

ఆదివాసీలకు చెందాల్సిన హక్కులను, చట్టాలను, రిజర్వేషన్‌లను పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ కృషి చేయాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొ.డా.ఈసం నారాయణ అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం ఆవరణంలో నర్సంపేట ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక సంఘం అధ్యక్షులు సువర్ణపాక పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం నర్సంపేట పట్టణ కమిటీ, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతాల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి విద్య, ఉపాధి అవకాశాల గురించి ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీల ప్రత్యేక చట్టాలను ఎత్తివేయడానికి కుట్రలు



జరుగుతున్నాయని ప్రాంతాల హక్కులను కాపాడుకొనుటకు ఐక్య ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలుపుదల చేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేయడం జరిగింది. వాసం ఆనంద్‌కుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ నూతనంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం, ఏజెన్సీ ప్రాంత చట్టాలపైన మాట్లాడుతూ భూభారతిలో అదనంగా పోడు భూములకు అటవీ హక్కు ప్రాంతాలకు స్థానం కల్పించాలని ఫారెస్ట్ రెవిన్యూ శాఖల సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాల్సిందిగా డిమాండ్ చేశారు. 1/70 చట్టానికి భంగం కలగకుండా పటిష్టంగా భూ భారతిని ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో అమలు చేయాలని తెలియజేయడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు భూములపై ఎటువంటి హక్కులు ఉండవని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈక నర్సయ్య, కాక నర్సయ్య, కొట్నాక ప్రవీణ్, ఈసాల కృష్ణయ్య, కొట్టెం వెంకటేశ్వర్లు, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, ఈసం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓంకార్ శతజయంతి సభకు వేలాదిగా తరలిరావాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి**

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



మే 12న మచ్చాపురం స్థూపం వదన జరిగే అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి సభను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం అందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నర్సంపేట ఎమ్మెల్యేగా, ప్రజల ప్రతినిధిగా ఎన్నికైన ఓంకార్ ప్రజల్లోకి వెళ్లి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తాడని పాలకులకు కనువిప్పు కలిగే విధంగా సమస్యలను అధ్యాయనం చేసి ప్రజల మనిషిగా గుర్తింపు పొందాడన్నారు. కానీ నేటి పాలకులు సమస్యలు తీర్చకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ, పేద వాళ్లను మరింత పేదవాళ్లుగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య మానవునికి కనీస అవసరాలను తీర్చకుండా తమ సొంత ప్రయోజనాల కోసం వ్యాపార లావాదేవీల కోసం పాకులాడుతూ కోట్లు సంపాదించుకుంటున్నారన్నారు. ఓంకార్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడానికి ఈ సభ ఎంతగానో ఉపయోగపడుతుందని అందుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సభలో ప్రముఖ కవులు గోరటి వెంకన్న, జయరాజు, ప్రముక కవి, గాయకులు యోచన, ప్రజాకళాకారులు, వామపక్ష పార్టీల నాయకులు భారీ ఎత్తున హాజరువుతున్నారని, ప్రజలు, మేధావులు, విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు, వేలాదిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం, అనుమాల రమేష్, కేశెట్టి శ్రీను, కొప్పుల సమ్మక్క, కర్నే సాంబయ్య, ఆకుల రాజేందర్, కందికొండ సాంబయ్య, వక్కల రాజమౌళి, కేశెట్టి పెద్ద సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### పాలన చేతకాక మూడున్నర సంవత్సరాలకు

# ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా డిల్లీలో తనను బ్యాంకర్లు చెప్పుల దొంగలాగా చూస్తున్నారని అభివర్ణించుకోవడం దురదృష్టకరమని దేశం ముందు తెలంగాణ పురువు తీస్తున్న సీఎం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సీఎం డిల్లీలో చెప్పుల దొంగగా కనబడితే స్థానికంగా గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధుల పరిస్థితి ఏమిటని గత కేసీఆర్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం, కేంద్ర ప్రభుత్వం అనుమతితోనే అప్పులు చేయడం జరిగిందని దేశంలో తెలంగాణ కన్న 28 రాష్ట్రాలు ఎక్కువగా అప్పులు చేశాయి. మిగతా రాష్ట్రాలలో ఈ పరిస్థితి లేనప్పుడు తెలంగాణకే ఈ స్థితి ఎందుకు వచ్చిందని, దీనికి కారణం అసమర్థతే అని, అధికారం కోసం ఎన్నికల ముందు అడ్డగోలుగా 420 హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత అపరిచితుడు లాగా మాట్లాడుతున్నాడన్నారు. తాను ఈ రాష్ట్రంలో లేనట్టుగా తనకేమి తెలియనట్టుగా కొత్తగా ఈ రాష్ట్రం అప్పుల్లో ఉంది. దివాలా తీసింది. అనాపైసా రావడం లేదు అని చెప్పడం ముఖ్యమంత్రి తాను ఇచ్చిన హామీల నుండి తప్పించుకోవడమే, నిన్న ముఖ్యమంత్రి మాటలు విన్నాక ఈ రాష్ట్రంలో ఏ కాంట్రాక్టర్ కూడా ముందుకు వచ్చి పనులు చేయలేని పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి కీలకమైన పథకాలు అమలు కూడా కష్ట సాధ్యమే అనిపిస్తుందన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి రాకుండా కంపెనీలలో పెట్టుబడులు పెద్దకుంటూ ఉద్యోగాల కల్పన జరుగకుండా ముఖ్యమంత్రి వాఖ్యలు సూచిస్తున్నాయన్నారు. ప్రజలు ఎక్కడ నిలదీస్తారో ఎక్కడా ఎదురు తిరుగుతారో అని భయపడి పరిపాలన చేతకాదు హామీలు అమలు చేయలేము అన్ని మూడున్నర సంవత్సరాలకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, మహాలక్ష్మీ, రైతు భరోసా రుణమాఫీ కళ్యాణలక్ష్మీ తులం బంగారం, పెన్షన్ల పెంపు లాంటి పథకాల అమలుపైన ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారని, దేశానికి అన్నంపెట్టే స్థాయికి ఎదిగిన తెలంగాణను నేడు దేశం ముందు దివాలా రాష్ట్రంగా చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో ఆల్‌ట్రేడ్ యూనియన్ సంఘాల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం పనిచేస్తుందనే కార్మిక హక్కుల సాధన కోసం ఉండబడినటువంటి 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం అంటేనే వారి భవిష్యత్తును అందకారంగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని, కార్మిక సంఘాల నాయకులు దుయ్యబట్టారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం అనేక పోరాటాలు నిర్వహించినప్పటికి ఆ పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం వలన సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులు తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డు పాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష వర్గంగా ఐఎఫ్టీయు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగల కుమార్, సిఐటియు నుండి హనుమకొండ శ్రీధర్, ఏఐటియుసి నుండి గోవర్ధనచారి, పెరుమాల రవి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సదస్సులో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, ఏఐసిటియు బాధ్యులు, హమాలి సంఘం రాష్ట్ర నాయకులు భూంపల్లి మునీశ్వర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన

ఖానాపురం, మే 6, ప్రభాతవార్త



సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కుల చట్టాలపై, బాల్య వివాహాలపై బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఆశోక్ మీటింగ్‌లో సఖి సెంటర్, చైల్డ్ హెల్ప్‌లైన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నిర్వహించారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి, కేస్ వర్కర్ స్వప్న, చైల్డ్ హెల్ప్‌లైన్ నుండి కేస్ వర్కర్ మౌనిక, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి పద్మలత, సోషల్ వర్కర్ మాట్లాడారన్నారు. మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల శాఖ ఆధ్వర్యంలో పైన విభాగాలు పనిచేస్తాయని మహిళలకు, పిల్లలకు వృద్దులకు, అందించే సేవలు వివరిస్తూ మహిళల బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి, వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు, మహిళ హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. అనిల్‌కుమార్, డీఈఎంవో భద్రయ్య, సీహెచ్‌వో వసంత, హెచ్ఈ ప్రేమలత, హెచ్ఎస్ దేవిక, ఎంపిహెచ్ఎస్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఇండ్ల కేటాయింపులో నిరుపేదలకు అన్యాయం

- అర్హత కలిగిన బాధితుల పేర్లను జాబితాలో చేర్చాలి
- ఎంపీడీవోకు వినతిపత్రం



రఘునాథపల్లి, మే 6 (ప్రభాతవార్త) : ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేయబడిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేసింది పూర్తిగా రద్దు చేయాలని రఘునాథపల్లి మండలంలోని మేకల గట్టు గ్రామస్తులు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేకలగట్టు గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి సెలక్షన్ జాబితా విచారణ చేసి చేసిన సర్వేను రద్దు చేసి సర్వేను మరల నిర్వహించి సరైన నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయాలని, చాలామంది నిరుపేదల ఇండ్లు కూలిపోవడం, వర్షాల వల్ల తలదాచుకోవడానికి సరైన జీవన ఆవాసం లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి నిజమైన నిరుపేదలను గుర్తించకుండా కమిటీ సభ్యులు వారికి అనుగుణంగా ఉన్నవారికి ఇండ్ల జాబితా ఎంపిక చేశారు. అర్హులైన వారు ఎల్1లో ఉన్నవారికి కూడా సెలక్షన్ ప్రయోక్రియలో పేరును పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. ఇందిరమ్మ సెలక్షన్ ప్రక్రియపై న్యాయమైన విచారణ చేపట్టాలని తెలిపారు.

– అర్హత కలిగిన బాధితుల పేర్లను జాబితాలో చేర్చాలి..:

ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వివరణ అడిగినా ఏమి సమాధానం ఇవ్వకుండా అధికారి కమిటీ సభ్యులు వెళ్లిపోయారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రీ సర్వే చేసి నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కు నరేందర్, జలగం మణెమ్మ, ఎం వసంత, ఈ నర్సింగరావు, ఎం.ప్రభాకర్, పండుగ హరీష్, సట్ల మధు, జి.రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అధికారి వీరు నాయక్



చిట్యాల, మే 6 (ప్రభాతవార్త): రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు చదివినయోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వీరు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో రైతు పున్నం అశోక్ సాగుచేసిన విత్తన నో తృత్తి వరి పంటను పరిశీలించాలి. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ శ్రీదేవి,ఏఈఓ లు రమణ కుమార్, సన్నీ రైతులు పాల్గొన్నారు.

## రైతు నేస్తంపై స్పందన కరువు

వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం, రైతులకు శాపం

చిట్యాల, మే 6 (ప్రభాతవార్త):



రైతులకు వివిధ పంటల సాగుపై అవగాహన కల్పించాలనే లక్ష్యం ప్రభుత్వం ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. కార్యక్రమంపై రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల వ్యవసాయ శాఖ అధికారులు తూ. .తూ మంత్రంగా కొనసాగిస్తూ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ లో రైతుల సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలను శాస్త్రవేత్తల ద్వారా పొవడం జరుగుతుంది. పంటల దిగుబడిపై ఆదర్శ రైతుల ద్వారా అనుభవా లను, దిగుబడులకు సంబంధించిన సూచనలను తెలియజేస్తారు. ఇప్పటివరకు బాగానే ఉన్నా.. కార్యక్రమంపై వ్యవసాయ శాఖ మండల అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని నీరు గా రుతున్నార నే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారుల స్పందించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ ఏవోను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## డబుల్ బెడ్రూం పంపకంలో అవకతవకలపై మెమోరాండం

నర్మెట, మే 6 (ప్రభాతవార్త) : నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామంలో డబుల్‌బెడ్ రూమ్ పంపకంలో జరిగిన అవకతవకలపై సిబిసిఐడిచే విచారణ జరిపించి ఇల్లు లేని పేదలకు న్యాయం చేయాలని అన్నారు మంగళవారం తహసిల్దార్‌కు మెమోరాండం మోకు కనుకారెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన 50డబుల్ బెడ్రూంలో పంపకం సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆయనకు పీఏగా ఉన్న భానుచందర్ కలిసి అవినీతి అక్రమాలకు పాల్పడి డబల్ బెడ్ రూమ్‌లు ఎక్కువ మందికి అనర్హులకు ఇచ్చారు. స్థలంలేని పేదలకు ఇవ్వకపోవడంతో బాధితపేదలు హైకోర్టును ఆశ్రయించగా జీవో నెంబర్ 10, 12 ప్రకారం ఇవ్వాలని ఆదేశం ఇవ్వగా దాన్ని జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా అధికార పార్టీకి అండగా ఉండి ఇండ్లులేని పేదలు మాత్రం సంవత్సరాలనుండి కోర్టు చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా జరిగిన అవినీతి, అక్రమాలకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడంతో పాటు సిబిసిఐడితో విచారణ చేయించి అవినీతికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని గూడులేని పేదలకు న్యాయం చేయాలని కనుకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రజాపురం నరసింహులు, భాను, ధర్మ భిక్షం, ఆజ్మీర సురేష్ నాయక్, బాధితులు కొమురయ్య, కొమరమ్మ, అనిత,కంతి రేణుక, కళావతి,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీ

బచ్చన్నపేట, మే 6 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలంలో అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా మంగళవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల రిజిస్ట్రీ నమోదును ప్రారంభించారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఫార్మర్ రిజిస్ట్రీలో పేరు నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు కోరారు. దీనికి సంబంధించి రైతు యొక్క ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్లతో లింక్ అయిన మొబైల్ నెంబరు ఫార్మర్ రిజిస్ట్రీ సమయంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని, దీనివలన రైతులకు వివిధ రకాల స్కీములకు సంబంధించిన ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. రైతులు అందరూ ఫార్మర్ రిజిస్టర్ లో వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇన్‌చార్జి) వసంత సుగుణ, వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## సరస్వతీ పుష్కరాలకు సీఎంను ఆహ్వానించిన మంత్రులు

కాళేశ్వరం, మే 6, (ప్రభాతవార్త



కాళేశ్వరంలో ఈనెల 15 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర మంత్రులు ఆహ్వానించారు. మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సరస్వతి పుష్కరాలకు రావాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దుద్దిల్ల శైలజా రామయ్యర్ లు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యానారాయణ రావు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కుల గణన జన గణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం.

బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి : చీకటి మహేష్

దంతాలపల్లి మే 06 (ప్రభాతవార్త : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం బిజెపి మానుకోట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించడం పట్ల బిజెపి మానుకోట జిల్లా పక్షాన భారత ప్రభుత్వానికి నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్నాం అన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనల సర్వే తప్పుల తడకగా ఉందన్నారు కొంతమంది నివాసాలకు సర్వే బృందాలు వెళ్లకుండానే కుల గణన సర్వే నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే కారణంగా కొన్ని కులాలకు నష్టం జరిగిందని అన్నారు. దేశవ్యాప్త జనగణన మరియు కుల గణన సర్వే దేశవ్యాప్తంగా చేయడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామ్ చంద్రరావు డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల అధ్యక్షులు గుండ గాని భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సర రెడ్డి రాణి రెడ్డి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షుడుగా ధరావత్ రాజునాయక్



నర్మెట, మే 6 (ప్రభాతవార్త) : బీజేపీ నూతన మండల అధ్యక్షుడిగా ధరావత్ రాజునాయక్ ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ ఎంపిక చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులుకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో బీజేపీపార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కష్టపడతానని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహనా కల్పిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

మహబూబాబాద్ వార్త

# అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం

-డాక్టర్ గుగులోతు రవి

మరిపెడ,మే6,(ప్రభాతవార్త): అవగాహనతోనే టీబీ వ్యాధిని అంతమొందించవచ్చని మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి నిర్ధారణకై తెమడ పరీక్షల నిమిత్తం 69శాంపిల్స్‌ను మండలంలోని వివిధ గ్రామాల నుండి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ నివారణ అనేది సమాజంలో అందరి బాధ్యతగా భావించాలన్నారు. టీబీ బ్యాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుండి మరోకరికి వ్యాపిస్తుందన్నారు. టీబీ వలన అకారణంగా బరువు తగ్గడం, నిరంతరం దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, విపరీతమైన జర్వం ఉన్నట్లైతే వైద్యుడిని సంప్రదించాలన్నారు. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న పిల్లలు, వృద్ధులకు టీబీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మధుమేహం, కిడ్నీవ్యాధులు,



హెచ్ఐవితో బాధపడుతున్న వారిలో టీబీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తులకు సాధారణంగా వెన్నునొప్పి, దృఢత్వం లోపించడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. క్షయవ్యాధి వలన వచ్చే ఆర్థరైటిస్ సాధారణంగా తుంటి, మోకాళ్ల నొప్పులను పెంచుతుందన్నారు. క్షయ అంటువ్యాధి స్త్రీ, పురుష లింగ భేదాలతో సంబంధం లేకుండా ఎవరికైనా రావోచ్చని తెలిపారు. ఊపిరితిత్తులకు ఎక్కువగా సోకుతుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం దగ్గు రావడం, ఆకలి మందగించడం చాతిలో నొప్పి, తెమడలో రక్తం చారలు కనబడటం ఈ వ్యాధి లక్షణం అన్నారు. క్షయవ్యాధి శరీరంలో ఏ భాగానికైనా రావచ్చని వెల్లడించారు. గోరు, వెంట్రుకలకు రాదని, రక్తప్రసరణ జరిగే ప్రదేశాలలో ఈ వ్యాధి వస్తుందని అన్నారు. ఊపిరితిత్తులకు కూడా శరీరంలోని ఏ ఇతర భాగాలకొస్తే ఆ వ్యాధిని ఎక్స్‌ట్రా పల్మనరీ టీబీ అంటారని తెలిపారు. టీబీ రోగులకు ఉచిత వైద్యంతో పాటు సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీకుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో పల్టీ.. వ్యక్తి మృతి

బయ్యారం,మే6,(ప్రభాతవార్త):



ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన తాటి ముత్తయ్య మరికొంతమంది కలసి ఆటోలో బొడ్రాయి ప్రతిష్టాపన కొరకు మేకను కొనడానికి మహబూబాబాద్ వెళ్తుండగా బయ్యారం మండలం కొత్తపేట గ్రామ సమీపంలో ఆటో పల్టీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలైయ్యాయి. తాటి ముత్తయ్యను ఖమ్మం మమత ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు మృతుని బార్య తాటి అంజమ్మ తెలిపారు. మృతుని బార్య పిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ చుంచు సురేష్‌పై బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మరిపెడ,మే6,(ప్రభాతవార్త):



అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అర్హులందరికి పార్టీలకతీతంగా ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో గునిగంటి మోహన్, గుండగాని మధుసూదన్, బాణాల రాజయ్య, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, మమత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి

-బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్

బయ్యారం,మే6,(ప్రభాతవార్త):



బయ్యారం మండలవ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయున్మార్ రోహింగ్య ముస్లిం లను గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాలని బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారు బి.విజయకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్, రోహింగ్య, ముస్లిం వారిని గుర్తించి వెంటనే వారిని స్వదేశాలకు పంపించాలని అన్నారు. గత నెల ఏప్రిల్‌లో పహల్గాంలో భారతీయులపై జరిగిన మారణకాండపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం వెంటనే వారివారి దేశాలకు వెళ్లాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. అటువంటి వారేవరైనా మన మండలంలో నివసించి ఉన్నట్లైతే పాకిస్తాన్ దేశంతో యుద్ధ వాతావరణం నెలకొని ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తె అవకాశం ఉన్నందున వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాల్సిందిగా తహశీల్దారును కోరారు.

## ఉద్యోగులపై మానవీయ కోణంలో ఆలోచించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే6,(ప్రభాతవార్త): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగులపై కోపం తెచ్చుకోకుండా మానవీయ కోణంలో ఆలోచించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మేము ఎలాంటి బోనస్‌లు, జీతాలు పెంచమని అడుగలేదన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా డిఏలు చెల్లించాలన్నారు. తెలంగాణ తప్ప మిగతా రాష్ట్రాల్లో ఆరు నెలలకు ఒకసారి డిఏ, 5సంవత్సరాలకు ఒకసారి పిఆర్‌సి ఇస్తున్నారన్నారు. 27రాష్ట్రాల్లో ఇస్తున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడంలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టకుండా మాకు రావాల్సిన 5డిఏలు, పిఆర్‌సి, మా కష్టార్జితం దాచిపెట్టిన సొమ్మును కూడా పెండింగ్‌లో పెట్టి మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే మనకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు వస్తున్నాయని అంటున్నాడన్నారు. మీ ప్రభుత్వం వచ్చాక కుల ఘణన విజయవంతం చేసింది మా ఉద్యోగులే కదా అని ప్రశ్నించారు. సహృదయంతో ఉద్యోగులకు సమస్యలను పరిష్కరించి మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయించి ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులు గీత, భూక్య రామోజి, సుజాత, కళ్లెం వెంకటరెడ్డి, హల్యానాయక్, ఉమాదేవి, కీర్తనరెడ్డి, కనకయ్య, శ్యామలదేవి, నాగరాజు, కౌసల్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి సాహు మహరాజు

మహబూబాబాద్ టౌన్,మే6,(ప్రభాతవార్త):



భారతదేశ మొట్టమొదటి రిజర్వేషన్ల పితామహుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సాహు మహరాజ్ అని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ తప్పెట్ల వీరన్న కొనియాడారు. సాహు మహరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కోర్టు సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఎస్సి, ఎస్టి టీచర్స్ అసోసియేషన్, కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. సామెల్, చాగంటి ప్రభాకర్, దుడ్డెల రామ్మూర్తి, మునిగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

గార్ల, మే6 (ప్రభాతవార్త):



ఈనెల20న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగకార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతు మంగళవారం ముల్కనూరు పిహెచ్‌సి ఎదుట తెలంగాణ కమ్యునిటి హెల్త్(ఆశ) వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆశకార్యకర్తలతో కలిసి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్‌కు సమ్మె నోటీసును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన కేంద్రప్రభుత్వం బలవంతంగా నాలుగు లెబర్ కోడులను తీసుకవచ్చి కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లెబర్ కోడులను వెంటనే రద్దుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాపిత సమ్మెలో అధికసంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పి.రమాదేవి, ఎం.రమణ, సమ్మి, కౌసల్య, సుజాత, ఉమా, నిరోషా, చంద్రమ్మ, తదితరులున్నారు.

## దివ్యాంగులకు వీల్‌చైర్‌ల అందజేత

మరిపెడ,మే6,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి కేంద్రానికి చెందిన దివ్యాం గులు రాజబా బు, వినోదలకు అమెజాన్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళ వారం వీల్ చైర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా బాలవికాస మనేజర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు బాలవికాస ఆధ్వర్యంలో ఆర్ధికసాయం చేయడం జరుగుతుందన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరి వెంట జజ్జూరి ఉపేంద్ర, ఏకయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇంధిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాలి

గార్ల, మే6 (ప్రభాతవార్త): అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేసి త్వరితగతిన ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయేది వర్షాకాలం దృష్టిలో పెట్టుకోవాలని వర్షాలు కురవడం వలన నిర్మాణానికి ఆటంకం ఏర్పడవచ్చని దీంతో నిర్మాణం పూర్తిచేయడం ఆలస్యం కావచ్చుని సూచించారు. మండలంలో ఇంధిరమ్మ కమిటిలతో లబ్దిదారుల ఎంపిక చేయడం మూలాన అనర్హులను ఎంపిక చేయడంతో ఇండ్లు లేని అసలైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇంధిరమ్మ కమిటీలు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని విమర్శిస్తు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పెర్కోన్నారు. ప్రతి గ్రామపంచాయితీలలో గ్రామసభలను ఏర్పాటు చేసి అర్హులైన అబ్దిదారులను ఎంపిక చేయడం సరియైన పద్ధతని, సర్వేల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు.

# తొర్రూరు వార్త

# ఎర్రబెల్లి పై విమర్శలు అర్ధరహితం

తొర్రూరు,మే 06,ప్రభాతవార్త




18 మాసాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోనలి బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు హయాంలో పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో చేసిన అభివృద్ధిని మత ఖాతాలో వేసుకోవడానికి కాంగ్రెస్ యత్నించడం హాస్యాస్పదమన్నారు.తొర్రూరులో మినీ ట్యాంక్ బండ్ పనులు దయన్న హయాంలో మంజూరు అయితే ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్స వాలు చేయడం సిగ్గచేటన్నారు.తొర్రూరు పట్టణంతోపాటు,మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ హయాంలో దయన్న చేసిన పనులు తప్ప మనేమీ కనిపించడం లేదన్నారు.దయన్న హయాంలో జరిగిన అభివృద్ధిపై,ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పార్టీ అధికారంలోకి రావడానికి చెమట చిందించిన నాయకులను,పక్కకు పెట్టి కొత్తగా ప్రతిపక్షాల నాయకులను ఉన్నపంగా చేర్చుకుంటున్నారని,వారే కాంగ్రెస్ ను ఓడిస్తారని స్పష్టం చేశారు.అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పాలన చేత కావట్లేదని చేతులత్తేశాడని పేర్కొన్నారు .స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్,నాయకులు ఈనెపల్లి శ్రీనివాస్,ఎస్.కె అంకుస్,మాలోత్ కాలు నాయక్,లేగల వెంకట్ రెడ్డి,మాచర్ల వెంకన్న, కుమారస్వామి,దామోదర్ రెడ్డి,గోసంగి భాస్కర్, సోమలింగం,పయ్యావుల రామ్మూర్తి,బాబు నాయక్,ఎర్రం రాజు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిలాంటి బాధ్యత ఆశా కార్యకర్తలది

తొర్రూరు,మే 06,ప్రభాతవార్త



తల్లి లాంటి బాధ్యత ఆశా కార్యకర్తలదని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు,మండల వైద్యాధికారి డాక్టర్ జ్వలితతో కలిసి డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడారు.ప్రతి మహిళా ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా ఆశా కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు.గర్భిణులు,బాలింతలు,శిశువులకు గడువులోగా వైద్యం అందేలా చూడాలన్నారు.మధుమేహం,రక్తపోటు తదితర దీర్ఘకాలిక ఓ వ్యాధి గ్రస్తులకు నెలవారి మాత్రలు విధిగా అందించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వచ్చే అసంక్రమిత వ్యాధులైన మధుమేహం,రక్తపోటు వంటి వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించేందుకు ఆశా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు.గ్రామాల్లో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా పంచాయతీలు,మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మీరాజ్,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస,డాక్టర్ నందన,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఏఎంసీ చైర్మెన్

తొర్రూరు,మే 06,ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాల తిరుపతి రెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పైండ్ల సోమయ్య,పైండ్ల మహేందర్‌ల పైండ్ల కేశమల్లు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సహకారంతో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు బాధిత కుటుంబాలకు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామన్నారు.ప్రమర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,అనుమాండ్ల నరేందర్ రెడ్డి,చెవిటి సధాకర్,కొమురయ్య,బిజ్జాల వరప్రసాద్,నాగిరెడ్డి,రవీందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మహబూబ్ రెడ్డి,వెంకన్న యాదవ్,వాసు రెడ్డి,రామ్మోహన్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి,దర్గయ్య,యాకన్న,చిట్టిమల్ల మహేష్, బుచ్చిరెడ్డి, శ్రీధర్ రెడ్డి,ధర్మారపు నాగయ్య, రామ్‌రెడ్డి, సుదాకర్, వెంకన్న,న రసింహ యాకుబ్‌రెడ్డి,ఎద్దు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు

నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త



ఈ నెల 20న నిర్వహించే అఖిల భాతర సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని పిఎచ్‌సీలో సమ్మెను విజయవంతం చేయడానికి అశావర్కర్లతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...బ్రిటీష్ పరిపాలనకాలములో పోరాడిసాదించుకున్న కార్మీక చట్టాలను రద్దుచేసి,కార్పొరేట్ శక్తులకు ప్రస్తుత పాలకులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు.కార్మీక చట్టాలు, సమస్యలపై బారి ఎత్తున నిర్వహించే సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు మండల నాయకులు బొల్లం ఎల్లయ్య,అశావర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

చిన్నగూడూరు,మే 6,ప్రభాతవార్త



మండలంలోని జయ్యారం పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణా తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ ఉపాధ్యాయ బృందంతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారికి అల్పహారం కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి సంతోష్ జయ్యారం పాఠశాలను సందర్శించి విద్యార్థులు వేసవి శిక్షణలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు తెజోన్నతరెడ్డి, రామకృష్ణ, ఉపేందర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సునిత, శ్రీనివాస్, స్వామినాథ్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సరిని పరిశీలించిన ఎంపిడివో

పర్వతగిరి, మే 6, ప్రభాతవార్త

సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈదురుగాలులు వలన మండలంలోని నర్సరీలపై వేసిన షెడ్ నెట్లు చెల్లచెదురు అయినందున ఎంపిడివో శంకర్‌నాయక్, ఎంపివో పాక శ్రీనివాస్, పర్వతగిరి మండల నర్సరీని సందర్శించి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు షేడే నెట్‌లను సరి చేసుకోవాల్సిందగా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా కంపోస్టు షెడ్‌ను సందర్శించి కాంపోస్టు తయారీ విధానాన్ని చేయుటకు సూచనలు ఇచ్చారు.



# వక్ఫ్ బోర్డు చట్ట సవరణతో పేద ముస్లింలకు న్యాయం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు

దంతాలపల్లి మే 06 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్ర రావు మాట్లాడుతూ విద్యా ఆర్థిక రంగాల్లో వెనకబాటుకు గురి అయిన నిరుపేద ముస్లింలకు న్యాయం చేయాలని లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడితే ప్రతిపక్ష పార్టీలు పెద్ద రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. నిరుపేద ముస్లింలకు అన్ని ప్రయోజనాలు కల్పించాలని ఉద్దేశంతో నరేంద్ర మోడీ చట్టసవనలు నూతన చట్టాలు తీసుకొస్తున్నప్పటికీ భాజపాను మద్దతుతో పార్టీగా ముద్ర వేస్తున్నారని అన్నారు ప్రస్తుతం వక్ఫ్ బోర్డ్ విషయంలోనూ కూడా విపక్ష పార్టీలు విమర్శలు చేయడం విడ్డూరం అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో లక్షల ఎకరాల భూములు ఉన్నాయన్నారు హైదరాబాదులో ఒక రాజకీయ నాయకుడి ఆధీనంలో సుమారు 1700 ఎకరాలు ఉందని పార్టీ ఆదాయం ఏం చేస్తున్నారో బహిరంగపరచాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ చట్టాన్ని నిరుపేద ముస్లింలకు అర్థమయ్యేలా బిజెపి కార్యకర్తలు గడపగడపకు తిరిగి వివరించాలని కార్యకర్తలను కోరారు. బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సరెడి రాణి రెడ్డి, మండల అధ్యక్షులు గుండ గాని భరత్, ,కారుపోతుల ఉప్పలయ్య, చిన్నాల ప్రవీణ్ భీష్మ ,ప్రవీణ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగారూ... విగ్రహావిష్కరణకు విచ్చేయండి...

గూడూరు, మే 6, ప్రభాతవార్త

గూడూరులో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు ఈనెల 10న ముహూర్తం ఖరారు చేసిన క్రమంలో ఈ



వేడుకకు రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కను విగ్రహ ఏర్పాటు కమిటీ ఆహ్వానించింది. ఈమేరకు కమిటీ భాధ్యుల్లో ఒకరైన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర నాయకుడు ఎండి యాకుబ్‌పాషాలు మంత్రి సీతక్కను కలిసి ఆహ్వాన పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పలువురు ప్రముఖుల చేతుల మీదుగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో మంత్రి సీతక్కను కలిసి ఆహ్వానించడం జరిగిందని, మంత్రి ఇందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మండల ప్రజలు ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట మాజీ వార్డు సభ్యుడు హెచ్చు శివకృష్ణ పాల్గొన్నారు.

## వానాకాలం పంట సాగుపై అవగాహన సదస్సు

గూడూరు, మే 6, ప్రభాతవార్త

వానాకాలం పంట సాగులపై రైతులకు అవగాహన కలిగించేందుకు ఈనెల 7న గూడూరు రైతువేదిక భవనంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు. 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమంలో భాగంగా మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఈ అవగాహన సదస్సులో పాల్గొని వానాకాలం సాగుకు అనువైన పంటలు, విత్తనాల ఎంపిక, గ్రామగ్రామానికి పిజెటిఎయు విత్తనాల పంపిణి గురించి రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. మండలానికి చెందిన రైతులు ఈ అవగాహన సదస్సులో పాల్గొని వానాకాలం పంటల సాగుపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా రైతులు ఫార్మర్ ఐడిని పొందేందుకు తమ తమ భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్ నంబర్‌కు లింక్ చేసిన మొబైల్ నంబర్‌తో తమ ప్రాంత ఎఇఓలకు లేదా తనను సంప్రదించి ఫార్మర్ ఐడి కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

## విద్యుత్ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

గూడూరు, మే 6, ప్రభాతవార్త

విద్యుత్ భధ్రత గురించి ప్రజలకు అవగాహన కలిగించే దిశగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మహబూబాబాద్ టెక్నికల్ డిఇ పెద్దిరాజం, డిఇ పి విజయ్‌కుమార్‌లు కోరారు. విద్యుత్ భధ్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గూడూరులో నిర్వహించిన సబ్‌డివిజన్ స్థాయి అవగాహన సమావేశంలో వారు పాల్గొని ఎఇలకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. విద్యుత్ భధ్రత పట్ల సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎల్‌సిలు తీసుకునే సమయంలో ఎలాంటి ఆతృత పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పనులు చేసే సమయంలో సిబ్బంది విధిగా ఎర్త్‌రాడ్, హెల్మెట్, గ్లౌజెస్ ఉపయోగించాలన్నారు. వినియోగదారుల ఇళ్లలో వెలుగులు నింపే సిబ్బంది తమ క్షేమం గురించి కూడా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజల్లో కూడా చైతన్యం కల్పించాలని సూచించారు. విద్యుత్ వినియోగం కోసం నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, విద్యుత్‌ను పొదుపుగా వాడాలని వినియోగదారులకు అవగహాన కలిగించాలని సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా భధ్రతా సూత్రాలు విధిగా పాటిస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ భధ్రతా వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను కూడా ఈ సందర్భంగా విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఎడి కవిత, ఎఇ ప్రణీత్, సబ్ ఇంజనీర్లు లక్ష్మణ్, మెట్టురాం, సబ్‌డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఛత్రపతి సాదూమహరాజ్ వర్ధంతి

గూడూరు, మే 6, ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా సంఘ సంస్కర్తగా పాటుపడిన ఛత్రపతి సాహూ మహారాజ్ 103వ వర్ధంతిని



సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానిక విద్యావనరుల కేంద్రం (ఎంఆర్‌సి) వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛత్రపతి సాదూమహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో దళిత బహుజనుల కోసం ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్యతో పాటు ఆ వేదిక ప్రతినిధులు మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, బోడ ఎల్లయ్య, సుధాకర్, సంపత్, వెంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

గూడూరు, మే 6, ప్రభాతవార్త

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకొని బంగారు భవిశ్యత్తును రూపొందించుకోవాలని ఎమ్మీఓ



రవికుమార్, పిఎస్ఐ కోటేశ్వర్‌రావులు కోరారు. మండలంలోని గూడూరు, పొనుగోడు, అయోధ్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులను వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిబిరాలలో చెప్పే విశయాలను అర్ధం చేసుకొని మరింత ప్రగతిని సాధించాలని కోరారు. ఈ సందర్భంగా శిబిరాల్లో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేస్తున్న ఇండోర్ గేమ్స్ గురించి వారికి వివరించి మెళుకువలు నేర్పించారు. వేసవి శిబిరాల ద్వారా విద్యార్థులు మంచి విజ్ఞానాన్ని, వినోదాన్ని, ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 8.30 నుండి రెండు గంటల పాటు నిర్వహించే ఈ శిబిరాలను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ కుటుంబానికి సాయం

గూడూరు, మే 6, ప్రభాతవార్త

మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన మేనురాతి వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆమె క్లాస్‌మెట్స్ మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. గూడూరు హైస్కూల్‌లో 1995-96 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన వెంకటలక్ష్మి మరణం ఆమె క్లాస్‌మేట్స్‌ను విశాదంలో ముంచింది. ఈమేరకు ఆమె కుమారుడిని, ఇతర కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి తమవంతు సాయంగా రూ.38 వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనం మురళి, నూకల సురేందర్, బోడ ఎల్లయ్య, పానుగంటి వెంకటాచారి, ఊకె లక్ష్మయ్య, రాంబాబు, మహమ్మద్, బయన్న తదితరులు పాల్గొన్నారు.






## మహిళపై అడవి దున్న దాడి

గంగారం మే 06ప్రభాతవార్త



గంగారం మండలంలోని మామిడిగూడెంలో సోమవారం సాయంత్రం తూనికి ఆకుల సేకరణకు వెళ్లి వస్తుండగా అడవి దున్న చెట్ల పొదల్లోనుండి అకస్మాత్తుగా వచ్చి జనగం సృజన అనే మహిళపై దాడి చేయడంతో ఆమె తలకు బలమైన గాయం కావడం తో అక్కడే ఉన్న స్థానికులు సృజనను వెంటనే ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకుంటాము

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, మే 6, ప్రభాతవార్త

మొగిళిచర్ల గీసుగొండ సరిహద్దులో గల గీసుగొండ మండలానికి చెందిన రైతుల భూముల్లో పండిన మొక్కజొన్న పంటను రైతులు జొన్నలతో కూడిన కంకులను రోడ్డుపై ఆరబోయగా ఈ నెల ఆదివారం అర్ధరాత్రి సమయంలో మొక్కజొన్న కంకులు అగ్ని ప్రమాదంలో సుమారు 40 ఎకరాల పంట మొక్కజొన్న పంట నష్టపోయిన సందర్భంగా ఇటీవల శ్రీలంక పర్యటన ముగించుకొని సోమవారం వచ్చిన పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హుటాహుటిన మంగళవారం రోజున



అధికారులతో కలిసి అగ్నిప్రమాదానికి కాలిబూడిదైన మొక్కజొన్న కంకులను అగ్ని ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. దీంతో కాలిబూడిదైన మొక్కజొన్న బూడిదను చూసి ఎమ్మెల్యే చలించిపోయిరు. అగ్ని ప్రమాదానికి గల దారుణ ఘటనను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు మనోధైర్యం కల్పిస్తూ అగ్ని ప్రమాదం జరుగడం అదృచ్చికమని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారాన్ని ఇప్పిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు హామి ఇచ్చారు. రైతులు తమ ప్రతి పంటపై ప్రతి సంవత్సరం రైతు భీమా చేయించుకోవాలని క్రమం తప్పకుండా రైతు భీమా చేసుకోవాలని ఆయన రైతులకు ఈ సందర్భంగా సూచించారు. రైతులు ఎప్పుడు కూడా ఎట్టి పరిస్థితుల్లో పొట్టుతో కూడిన మొక్కజొన్న పంటలను ఆరబోయవద్దని కేవలం ధాన్యం మాత్రమే ఆరబోసుకోవాలని రైతులకు ఆయన రైతులకు సూచనలు చేశారు. నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేయాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, కిసాన్ మార్కెట్ డైరెక్టర్ రుద్రప్రకాష్, గీసుగొండ రైతులు మొగిళిచర్ల రైతులు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గీసుగొండ, మొగిళిచర్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కె హబ్ ఇన్చార్జ్ కోఆర్డినేటర్ గా సిద్దార్థ

ఎడ్యుకేషన్ కేయూ, మే 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ కె-హబ్ లో ఇంచార్జ్ కోఆర్డినేటర్ గా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) మెకానికల్ ఇంజనీరింగ్ ఒప్పంద అధ్యాపకుడు ఎ.సిద్దార్థ ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఎ.సిద్దార్థ ను అభినందించారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

-లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి..

-రవాణా, పారిశుద్ధం, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి

-గతంలో సమ్మక్క సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి..

-చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు

-పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..

-అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు ఆదేశం

-సమీక్షా సమావేశంలో పాల్గొన్న సీఎస్, డీజీపీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నది పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలపై డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ పుష్కరాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు. ఈ పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఖిసరస్వతీ పుష్కరాలుఖి పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా క్రీయాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్ల ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియ జేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను విస్తృతంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు ఆదాయం చేకూరిందని, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ వివరించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షి ణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు. పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానంసరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్. కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మాచారిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీలు తీసుకున్న సూచనల మేరకు సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్‌లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలన్నారు. జిల్లాలో వేసవి నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలుగకుండా చూసుకోవాలని అవసరం ఉన్న చోట వాటర్ సోర్సెస్‌ను వినియోగించుకోవాలన్నారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్‌శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని, పైప్‌లైన్‌లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని నీరు వృదా కాకుండా చూసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం ధరకాస్తు చేసుకున్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ యువతీ యువకుల ధరఖాస్తులను పరిశీలించి బ్యాంకులకు జాబితా పంపాలని ప్రభుత్వ సూచనల ప్రకారం లబ్ధిదారులకు వేగంగా ఇబ్బందులు లేకుండా సేవలందించాలన్నారు. అదేవిధంగా జాతీయ ఉపాధిహామి పథకం నిధుల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించాలని, జిల్లాలో కొత్త గ్రామపంచాయతీల్లో సెగ్రిగేషన్ షెడ్స్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ప్రతి కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిపిఓ హరిప్రసాద్, ఆయాశాఖల అధికారులు నర్సింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, రాజయ్య, మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్, నరేష్‌రెడ్డి, ఉదయ్, డిఈ ఉపేందర్, పవన్‌కుమార్, ఎంపిడివోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

# సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- సదస్సులతో భూసమస్యలపై అవగాహన

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలెట్ ప్రాజెక్టుగా స్టేషన్‌ఘనపూర్ మండలం ఎంపికైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం ఘనపూర్ మండలం రాఘవాపూర్, థానేదార్‌పల్లిలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్, ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈసదస్సుల ద్వారా రెవిన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూసమస్యలు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే, సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో భూభారతి చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూరికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూస్వభావం తప్పులు,



నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ మండలంలోని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు ఆర్డీఓలు, తహసీల్దార్‌లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.